టిడ్కో ఇళ్లూ అమ్మేశారు..!

పురపాలక శాఖ ఉద్యోగుల పాత్ర
అల్లూరయ్య విచారణలో వెలుగు చూస్తున్న నిజాలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: రాజీవ్‌నగర్ నకిలీ ఇంటి పట్టాల కేసులో తవ్వే కొద్దీ విస్తు పోయే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి. 'అందరకీ ఇళ్లు' పథకం కింద నిర్మించిన టిడ్కో గృహాలను కూడా అమ్మేశారు. ఇందులో శ్రీకాళహస్తి పురపాలక సంఘంలోని ఓ కీలక అధికారితో పాటు మరో నలుగురు ఉద్యోగుల పాత్ర ఉన్నట్లు అల్లూరయ్య పోలీసుల విచారణలో చెప్పినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. విజిలెన్సు అధికారులచే విచారణ చేయిస్తే వాస్తవాలు వెలుగు చూసే అవకాశం ఉంది. శ్రీకాళహస్తి పట్టణ శివారులోని రాజీవ్ నగర్ లో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి ఆదేశాల మేరకు పురపాలక ఉద్యోగి అల్లూరయ్య ఇంటి నుంచి రెవిన్యూ, పురపాలక, పోలీసు అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి మొదట విడతగా 309, రెండవ విడత 1312 ఇంటి పట్టాలు స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. పట్టాలను స్వాధీనం చేపుకోవడంతో పాటు అల్లూర య్యను శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి విచారణలో అల్లూరయ్య నమ్మలేని నిజాలు చెప్పినట్లు తెలిసింది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 'అందరికీ ఇళ్లు' పథకం కింద రాజీవ్ నగర్ కాలనీలోనే టిడ్కో వారు సుమారు 6వేల ఇళ్లు నిర్మించారు. డబ్బు చెల్లించిన లబ్దిదారులకు వీటిని లాటరీ పద్దతిలో కేటాయించారు. అయితే 2019లో రాష్ట్రంలో అధికార మార్పిడి జరగడంతో టిడ్కో గృహాలు లబ్దిదారులకు స్వాధీనం చేయలేదు. అయితే ఈ ఇళ్లను పేదలకు కేటాయిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కొంతకాలంగా చెబుతున్న సంగతి తెలిసిందే. ఇదే అదనుగా అల్లూరయ్య, శ్రీకాళహస్తి పురపాలకశాఖలో ఓ కీలక అధికారి, మరో నలుగురు ఉద్యోగులు కలసి టిడ్కో గృహాలను అమ్మకానికి పెట్టినట్లు సమా చారం. మొదట్లో డబ్బు చెల్లించి... ఆ తరువాత తమకు ఇళ్లు వద్దని చెప్పిన వారి జాబితా తీసు కుని వీరు అక్రమాలకు పాల్పడినట్లు తెలిసింది. టిడ్కో ఇల్లు ఒక్కొక్కటి రూ.50వేల వంతున అమ్మినట్లు సమాచారం. ఇలా ఈ పురపాలక ఉద్యో గులు సుమారు 200 ఇళ్ల వరకు విక్రయించి నట్లు తెలిసింది. పోలీసుల విచారణలో పురపాలక ఉద్యోగి ఈ టిడ్కోఇళ్ల విషయం చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి ఎంతో నమ్మకంతో ఏరి కోరి తెచ్చుకున్న ఓ అధికారి ఇలా టిడ్కో ఇళ్లను అమ్మేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ అక్రమాలు వెలుగు చూడాలంటే విజిలెన్సు విచారణ నిష్పక్షపాతంగా చేయాల్సి ఉంది. అధికారులు ఏం చేస్తారో వేచి చూద్దాం.

ప్లాస్టిక్ రహిత నగరంగా తిరుపతిని తీర్చిదిద్దుదాం: కమిషనర్

విశాలాంధ్ర-తిరుపతి : ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుపతి నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చి దిద్దేందుకు అందరూ కృషి చేయాలని పారిశుధ్య విభాగపు అధికారులను కమిషనర్ హరిత ఐఏఎస్ ఆదేశించారు. నగరపాలక సంస్థ లో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్యశాఖ అధికారులు, శానిటరీ సూపర్ వైజర్లు, మేస్త్రిలతో నగరంలో పారిశుద్ధ్య నిర్వహణపై గురువారం సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ త్వరలోనే స్వచ్ సర్వేక్షన్ బృందం తిరుపతికి రానుందన్నారు. నగరంలో ఎక్కడా చెత్త లేకుండా సిబ్బంది అంతా కలసి కట్టుగా పనిచేయాలని అన్నారు. ప్రతి ఇంటి వద్ద, దుకాణాల వద్ద ఉత్పత్తి అయిన తడి, పొడి చెత్త ను నగరపాలక సంస్థ వాహనాల వారికి అందించాలని, అలా కాకుండా రోడ్ల పక్కన వేసిన వారికి జరిమానాలు విధించాలని సిబ్బందిని ఆదేశించామన్నారు. నగరంలో ఎక్కడా ప్లాస్టిక్ వినియోగం లేకుండా తనిఖీలు చేపట్టి, జరిమానా లు విధించాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని చికెన్, మటన్ దుకాణాల వద్ద పారిశుద్ధ్యం బాగా ఉండేలా చూడాలన్నారు. అలాగే మటన్, చికెన్ ప్లాస్టిక్ కవర్లలో ఇవ్వకుండా ఇంటివద్ద నుండి డబ్బాలు తెచ్చుకునేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుండే డ్రైనేజీలో చెత్త, మట్టి తొలగించే పనులు చేపట్టాలన్నారు. యూజర్ చార్జీలు కూడా ప్రతి నెలా సక్రమంగా వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. వీధికుక్కల నియంత్రణకు తగు చర్యలు తీసుకుంటూ ఉన్నామన్నారు. అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను తూ కివాకం ఏర్పాటు చేశామన్నారు. వీధుల్లో పట్టుకున్న కుక్కలను అక్కడికి తీసుకెళ్ళి వెటర్నరీ డాక్టర్ పర్యవేక్షణలో స్టెరిలైజ్ చేసిఅంటి రాబీస్ వాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. ఇప్పుడు కంప్లైంట్ సెల్ ను హెల్త్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ హరకృష్ణ, శానిటరీ సూపర్ వైజర్లు, ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

కలవకొండలో ఘనంగా శ్రీలక్ష్మీ నరసింహస్వామిజయంతి

విశాలాంధ్ర-చిల్లకూరు: కలవకొండ పై వెలసిఉన్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి జయంతి వేడుకలను ఛేర్మన్ కందల ఆనందరావు ఆధ్వర్యంలో, ఇవో కొమ్మలపూడి నవీన్ కుమార్ పర్యవేక్షణలో గురువారం ఘనంగా, అత్యంత వైభవంగా నిర్వహించారు. పల్లకిలో స్వామి వారి ఊరేగింపు ఉత్సవం కోలాహలంగా, ఆనందో త్సాహాలతో, భక్తుల పారవశ్యం లో జరిగింది. చెన్నై కి చెందిన పోన్నలూరు రామచంద్రారెడ్డి, కవిత దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. మద్యాహ్నంతిప్పగుంటపాళెంభక్తబృందంవారు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

గంజాయి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి పట్టణము, తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు వైసీపీ ప్రభుత్వంలో యువత, నిరుద్యోగుల ఎదుర్కొంటున్న సమస్యలలో భాగంగా విలేకర్ల సమావేశములో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహా యాదవ్, మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గంజాయి కేంద్రంగా మారిందని నిరుద్యోగ యువత గంజాయిని సేవిస్తూ అనేక అసాంఘిక కార్యక్రమాలకు అలవాటు పడిపోయారని తిరుమలా లాంటి పవిత్ర పుణ్యక్షేత్రంలో గంజాయిని అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు తిరుపతి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మన్నూరు సుగుణమ్మ, మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకీ నిరుద్యోగుల సంఖ్య పెరిగిపోతుందని యువకుడు ఒకసారి అవకాశం అంటూ తన మాత్రం ముఖ్యమంత్రి పదవి అనుభవిస్తూ నిరుద్యోగులను ఉద్యోగం లేకుండా చేశారని విమర్శించారు సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జీ నెలవల సుబ్రమణ్యం, మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మరలా పునర్నిర్మాణం కావాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసి ఐటీ మంత్రిగా నారా లోకేష్ ను చేస్తే రాష్ట్రంలో నిరుద్యోగ యువకులు ఉద్యోగాలు పొందుతారని తెలిపారు తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి గార్లతో కలిసి మాట్లాతున్న మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంఛార్జీవర్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి అన్ని విధాల రాష్ట్రం సర్వనాశనం అయిపోయిందని మధ్యతరగతి ప్రజలు పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో నాన్న అస్తులు పడుతున్నారని విమర్శించారు ఈ కార్యక్రమంలో వెంకటగిరి, డక్కిలి,రాపూరు, సైదాపురం, బాలాయపల్లి మండలాల అధ్యక్షులు పప్పు చంద్రమౌళి రెడ్డి, పోలంరెడ్డి కోటేశ్వర రెడ్డి, దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి, కట్టా మోహన్ కృష్ణారెడ్డి, రాయి మస్తాన్ నాయుడు,

పైప్ లైన్ లీకేజీ పనులను పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణ ప్రాంతంలోని అలాగే పుత్తూరు పట్టణ ప్రధాన కాలువను కొంతమంది ఆక్రమించి భవనాలు నిర్మించి నట్టుగా కంప్లైంట్ ప్రజలనుండి రావటం తోటి వెంటనే మండల సర్వే వారి సహకారంతో సర్వే నిర్వహించడం జరిగినది. సదరు సర్వేనందు రెవిన్యూ రికార్ట్స్ ప్రకారం పుత్తూరు చెరువు కాలువ 13 అడుగులు ఉండాలి కానీ కొంతమంది కాలువను ఆక్రమించి భవనాలు నిర్మించడం వలన అక్కడ నీరు ప్రవహించుటకు ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్నదని గమనించి సర్వే రాళ్లను కాలువకు ఇరుప్రక్కల నాటించడం జరిగినది. కాలువను ఆక్రమించి భవనాలు మరియు ప్రహరీ గోడలను నిర్మించినటువంటి యజమానులు ఎవరైతే ఉన్నారో వారందరూ కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆ నిర్మాణాలను వెంటనే తొలగించి పురపాలక సంఘం సహకరించవలసిందిగా కోరడమై నది అలాగే ఈరోజు మున్సిపల్ కమిషనర్ పుత్తూరు వారు నందిమంగళమ్ అండర్పాసను సంద ర్శించడం జరిగినది నంది మంగళ ప్రజలు లైట్లు లేకపోవడం వల్ల రాత్రి కాలంలో తిరుగుటకు ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నామని మినిస్టర్ మేడం దృష్టికి తీసుకురావడం మేడం గారు వెంటనే లైట్లు బిగించమని ఆదేశించడం వెను వెంటనే కమిషనర్ నందిమంగళం ని పరిశీలించి మూడు కొత్త లైట్లు అండర్ పాస్ వద్ద వేయడం జరిగినది అలాగే నందిమంగళం స్మశాన రోడ్డు ఆనుకుని ఉన్న మురికి కాలవను పరిశీలించి వెంటనే మురికి కాలమును శుభ్రపరచవలసిందిగా శాలరీ ఇన్స్పెక్టర్ మోతి లాల్ కి ఆదేసాలు జారీ చేయడం జరిగినది.

జిల్లాలో గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

స్పందన అర్జీలు సకాలంలో అర్థవంతంగా పరిష్కరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : జిల్లాలో గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని, స్పందన అర్జీల సకాలంలో పరిష్కారం అర్థవంతంగా వుండేలా చూడాలని, రీఓపెన్ జరగరాదని అన్నారు. గురువారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్ రెడ్డి పలు ప్రభుత్వ అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలపై వర్చువల్ విధానంలో కార్యదర్శులతో, అన్ని జిల్లాల కలెక్టర్లతో , జేసి లతో సమీక్ష నిర్వహించగా స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి, జాయింట్ కలెక్టర్ డి కె బాలాజీ , జిల్లా అధికారులు హాజరయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వర్చువల్ సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశమై సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూహక్కు భూరక్ష రీసర్వే కు సంబంధించి 69 గ్రామాల్లో ఈ కే వైసి తో సహా పూర్తియిన 9389 మంది రైతులకు భుహక్కు పత్రాల పంపిణీ 84 శాతం జరిగిందని తప్పులు లేకుండా మిగిలిన భూహక్కు పత్రాలను త్వరగా అందించాలని, హద్దు రాళ్ళు నాటడం వేగవంతం చేయాలని అన్నారు. స్పందన అర్జీలు పరిష్కారం జిల్లాలో బాగుందని , స్పందన కార్యక్రమంలో అందిన అర్జీల పరిష్కారం సకాలంలో అర్థవంతం గా పరిష్కరించాలని ఒక్క అర్జీ కూడా రీ ఓపెన్ కారాదని సూచించారు.గృహనిర్మాణలకు సంబంధించి బిలోబేస్ మెంట్ లెవల్ 27 వేలు, బేస్ మెంట్ లెవల్ 18 వేలకు పైగా వున్నాయని , పూర్తియినవి 14, 500 వరకు వున్నాయని ముఖ్యంగా బేస్ మెంట్ లెవల్ లో వున్నవాటి ని రూఫ్ లెవల్ తీసుకు రావడం పై , ఆర్ సి లెవల్‌లో వున్న 2700 గృహాల ను పూర్తికి దృష్టి పెట్టి పూర్తి చేయాలని సూచించారు. జగనన్న పాలవెల్లువ మహిళా సభ్యులకు జగనన్న చేయూత అందించాలని, పాడిపరిశ్రమ కు చేయూత ఇవ్వాలని అన్నారు. జిల్లాలో 844 మహిళలు పాలవెల్లువ సభ్యులకు గానూ 831 మహిళలకు చేయూత అందించామని అన్నారు. మహిళల ఆర్థిక ఎదుగుదలకు చేయూత పథకం మరింత మహిళలకు అందించాలని అన్నారు.నిర్మాణంలో వున్న ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలు సచివాలయాలు, ఆర్ బి కే లు, బి ఎం సి యు లు , ఏఎంసియులు, విలేజ్ హెల్త్ క్లినిక్స్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు.

అర్హతగల రైతులకు డ్రిప్ పరికరాలు జూలై 20 లోపు అందించాలని సూచించారు. నరేగా ఉపాధి పనుల జాబ్ కార్డుల ఆధార్ అనుసంధానం జూన్ ఆఖరకు పూర్తి కావాలని తెలిపారు. జూలై నుండి ఆధార్ బేస్డ్ జాబ్ కార్డ్ తప్పనిసరి అని అన్నారు.స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ లో భాగంగా సంపద కేంద్రాల వినియోగం పూర్తి స్థాయి కి తీసు కురావాలని అన్నారు. ఓ డి ఫ్ ప్లస్ లో వున్నాయని గ్రామసభల్లో మరోమారు డిక్లేర్ చేయాలని అన్నారు. ఈ సమీక్షలో డి ఆర్ ఓ శ్రీనివాసరావు, డి పి ఓ రాజశేఖర్ రెడ్డి, పిడి లు డ్వామా శ్రీనివాస ప్రసాద్, మెప్మా రాధమ్మ, డి ఆర్ డి ఎ జ్యోతి, ఏ డి సర్వే జయరాజ్, హౌసింగ్ వెంకటేశ్వర్లు, జిల్లాపంచాయతీ రాజ్ ఇంజనీర్ శంకర నారాయణ, జిల్లా గ్రామీణ నీటిపారుదల ఇంజనీర్ విజయకుమార్, ఆర్ డి టూరిజం రమణ ప్రసాద్ ,వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైసీపీ అండతోనే రాజీవ్‌నగర్‌లో అక్రమాలు

టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమగ్ర విచారణ జరిపిస్తాం: బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వైసీపీ అండతోనే రాజీవ్‌నగర్‌లో అక్రమాలు జరుగుతు న్నాయని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాజీవవ్ నగర్ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ఇళ్ల స్థలాలు కోల్పోయిన వారికి వాటిని తిరిగి అప్పగిస్తామన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. శ్రీకాళహస్తి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాజీవ్ నగర్ లో సుమారు రూ.300కోట్లు అక్రమాలు జరిగాయన్నారు. ఈ అక్రమాల్లో పురపాలక ఉద్యోగి అల్లూరయ్యతో పాటు వీఆర్వో బాలమురళి కీలక పాత్ర పోషించారన్నారు. అల్లూరయ్య, వీఆర్వో బాలమురళి సహకారంలో ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు బుల్లెట్ జయశ్యామ్, సాధన మున్నా రాయల్, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి ప్రధాన అనుచరుడు సలీం మరికొందరు రాజీవ్ నగర్ లో ఇళ్ల స్థలాలు విక్రయిస్తూ రూ.కోట్లు గడించారని ఆయన ఆరోపించారు. ఈ ముఠా చేస్తున్న అక్రమాలు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డికి తెలిసినా వారిపై ఇంత కాలం ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. రాజీవ్ నగర్ అక్రమాల్లో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డికి కూడా వాటా ఉందని ఆయన ఆరోపించారు. అధికారులు నిష్పక్షపాతంగా విచారిస్తే అక్రమార్కుల విషయాలు వెలుగులోకి వస్తాయన్నారు. తన బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో రాజీవ్ నగర్ అక్రమాలపై విచారణ జరిపించి... అనర్హులకు ఇచ్చిన 2,700కు పైగా పట్టాలు రద్దు చేయించారన్నారు. ఈ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కాపాడారన్నారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక వీఆర్వో బాలమురళి సాయంతో అధికార పార్టీ నేతలు ఖాళీ స్థలాల వివరాలు తెలుసుకుని అమ్మకానికి పెట్టారన్నారు. ఈ ఖాళీ స్థలాలకు పురపాలక ఉద్యోగి అల్లూరయ్య, వీఆర్వో బాలమురళి పట్టాలు తయారు చేసి ఇస్తూ అధికార పార్టీ నేతలకు సాయం చేస్తూ వచ్చారన్నారు. అల్లూరయ్య అక్రమ మార్గంలో పురపాలకశాఖలో ఉద్యోగం పొందారన్నారు. అల్లూరయ్య తండ్రి ఆనందయ్య బతికి ఉండగానే ఆయన మరణ ధృవీకరణ పత్రం తీసుకు వచ్చి ఆయన జూనియర్ అసిస్టెంటు ఉద్యోగం పొందారన్నారు. అల్లూరయ్య తండ్రి ఆనందయ్య నేటికీ బతికే ఉన్నారని... ఆయన చెన్నైలో నివాసం ఉన్నట్లు తమకు పక్కా సమాచారం ఉందన్నారు. అల్లూరయ్య అక్రమ మార్గంలో సంపాదిస్తూ రూ.కోట్లకు పడగలెత్తారని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆరోపించారు. అదేవిధంగా వీఆర్వో బాలమురళి రాజీవ్ నగర్ లో విద్యుత్ కనెక్షన్ కు రూ.30వేలు వసూలు చేస్తున్నారని... ఖాళీ స్థలాలను ఒక్కొక్కటి రూ.5లక్షల వరకు ధర నిర్ణయించి విక్రయిస్తున్నారని ఆయన ఆరోపించారు. తొట్టంబేడు తహసీల్దారుగా పని చేసిన పరమేశ్వరస్వామి, వీఆర్వో బాలమురళి సాయంతో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి తన అనుచరులకు రాజీవ్‌నగర్‌లో సుమారు 300 పట్టాలు ఇప్పించారన్నారు. ఈ పట్టాల మంజూరుపై ఉన్నతాధికారులు విచారణ జరపాలని ఆయన డిమాండు చేశారు. అల్లూరయ్య నుంచి 1600కు పైగా పట్టాలు స్వాధీనం చేసుకున్నప్పటికీ ఆయనపై ఇంతవరకు ఎందుకు కేసు నమోదు చేయలేదని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రశ్నించారు. రాజీవ్ నగర్ లో అక్రమాలకు పాల్పడిన వీఆర్వో బాలమురళి, ధర్మకర్తల మండలి సభ్యులు బుల్లెట్ జయశ్యామ్, సాధన మున్నారాయల్, ఎమ్మెల్యే బియ్యపు మధు ప్రధాన అనుచరుడు సలీంపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు. సొంత ఇంటిని సరిదిద్దుకో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి సొంత ఇంటి సమస్యలు సరిదిద్దుకుని ఇతరులు గురించి మాట్లాడాలని టీడీపీ నేత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హితవు పలికారు. తన చిన్నాన్న బొజ్జల హరినాథరెడ్డి మరణంపై విచారణ జరిపిస్తానని బియ్యపు మధు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తన చిన్నాన్న బొజ్జల హరినాథరెడ్డి ఎలా తుదిశ్వాస విడిచారో అందరికీ తెలుసన్నారు. అయితే బియ్యపు మధు దిగజారి రాజకీయం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 8వ తేదీ తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, చిన్నాన్న బొజ్జల హరినాథరెడ్డి ప్రథమ వర్ధంతి ముగిసిన తరువాత తన సోదరుడు బొజ్జల సురేష్ రెడ్డితో కలసి మీడియాతో మాట్లాడతామన్నారు. బియ్యపు మధు తన సొంత బావ మరిది సామాను శ్రీధర్ రెడ్డికి ఎలా మోసం చేశారో అందరికీ తెలుసన్నారు. సామాను శ్రీధర్ రెడ్డికి ఆహారంలో విషం పెట్టి చంపడానికి ప్రయత్నించినట్లు ఆయనే స్వయంగా చెప్పారని ఈ సందర్భంగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గుర్తు చేశారు. ఇలాంటి వ్యక్తిత్వం గల బియ్యపు మధుసూదనరెడ్డి తమ కుటుంబం గురించి విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈయనకు ప్రజలే తగు సమయంలో బుద్ది చెబుతారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టీడీపీ నేతలు విజయకుమార్, మిన్నల రవి, సుబ్బయ్య, ప్రసాద్ రావు, గాదిపాకుల గోపి, ప్రకాశ్ నాయుడు, ప్రతాప్, దారా పాండు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదవానికి న్యాయం చేస్తా..!: ఎన్ఓసీల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ప్రభుత్వ భూముల ఆక్రమణకై వచ్చిన భూ మాఫియా అసాంఘిక శక్తుల నుంచి పేదవారి ఇళ్లను కాపాడటం కోసం.. అదుపుతప్పిన శాంతి భద్రతల పరిరక్షణకై కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పలేదు.అందులో భాగమే అవిలాల,గాంధీ పురం పంచాయతీలకు చెందిన ప్రభుత్వ, మఠం భూముల్లో కట్టిన ఇళ్లకు పంచాయతీల నుంచి ఎన్ఓసిలు ఇవ్వకుండా నిలిపివేయడం జరిగింది. మూడున్నర ఏళ్లుగా శ్రమించి అక్కడ ప్రశాంతత నెలకొల్పడం జరిగింది.ఇప్పుడు నిజమైన పేద వారికి న్యాయం జరిగేలా చూస్తున్నా.. అందుకే అధికారులను కమిటీలుగా ఏర్పాటు చేసి కట్టిన ప్రతి ఇంటికీ పంపించి ఆ ఇంటి ఆధారాలను పరిశీలించిన తర్వాత అన్నీ సక్రమంగా వున్న ఇంటి యజమాని పేరిట పంచాయతీ తరపున పన్ను, విద్యుత్తు మీటరు తీసుకు నేందుకు అవసరమైన నో అబ్జక్షన్ (ఎన్ఓసీ) లెటర్ ఇవ్వడం జరుగుతోంది" అంటూ చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్పష్టం చేశారు. తిరుపతి రూరల్ మండలం అవిలాల, గాంధీపురం పంచాయతీల పరిధిలోని దరఖాస్తు పట్టా,మఠం భూముల్లో ఇంటి నిర్మాణాలు చేసుకున్న పేద వారికి ఆ గురువారం ఎస్వీయూ శ్రీనివాస ఆడిటోరియం వేదికగా ఎన్ఓసీలను పంపిణీ చేశారు. గత ప్రభుత్వం ఆక్రమిత భూముల్లో నిర్మించిన ఇళ్లకు పన్నులు, విద్యుత్ సరఫరా కు అనుసరించిన విధానాన్ని యథావిధిగా పాటిస్తూ అర్హులైన వారందరికీ ఎన్ఓసీలను ఇవ్వడం, ఇంత కాలం ఎదురు చూసినందుకు తమ ఇంటి వద్దకే ఎన్ఓసీ ఇచ్చేలా చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

జగనన్నని ,సంజీవయ్యని గుర్తు పెట్టుకోండి

- గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేట నియోజకవర్గం లో నిరంతరాయంగా సాగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సూళ్లూరుపేట మున్సిపాలిటీ లోని 8 వ వార్డులో గురువారం కిలివేటి సంజీవయ్య పర్యటించారు, గడపగడపకు వెళ్లిన ముందుగా వాళ్లకు ప్రభుత్వ పథకాలు లబ్ది పొందారా లేదా అడిగి తెలుసుకున్నారు, ఆయన దృష్టికి తెచ్చిన కొన్ని సమస్యలకు అప్పటికప్పుడే పరిష్కారం కల్పించారు, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందిన మీరంతా జగనన్నని ,సంజీవయ్యను ,ఫ్యాన్ ను గుర్తుపెట్టుకోవాలి అని విజ్ఞప్తి చేశారు,ఈ చిన్ని సత్యనారాయణ ,పోలూరు పద్మ, కౌన్సిలర్లు మిజూరు రామకృష్ణ రెడ్డి, ముత్తుకూరు లక్ష్మమ్మ ,కో అప్షన్ సభ్యుడు కాళహస్తి బాబురావు,వైసీపీ నేతలు జెట్టి వేణుయాదవ్, కామిరెడ్డి మోహన్ రాజారెడ్డి ,ఐతా శ్రీధర్,అలవల సురేష్, మెప్మా అధ్యక్షురాలు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్ తీర్పుపై అప్పీలు వెళ్లడానికి వీలుండదు

- సత్యవేడు జ్యుడిషియల్ కోర్టు ఇన్చార్జ్ న్యాయమూర్తి గోపాలకృష్ణ

విశాలాంధ్ర- సత్యవేడు: లోక్‌అదాలత్ తీర్పుపై అప్పీలు వెళ్లడానికి కక్షిదారులకు అవకాశం ఉండదని సత్యవేడు జ్యుడీషియల్ కోర్టు ఇన్చార్జి న్యాయమూర్తి గోపాలకృష్ణ స్పష్టం చేశారు.గురువారం న్యాయమూర్తి గోపాలకృష్ణ మాట్లాడుతూ అప్పీలు లేని అంతిమ విజయం లోక్ అదాలత్ లోనే సాధ్యం అన్నారు. ఇందులో భాగంగానే మే 13వ తేదీన కోర్టు ఆవరణలో జాతీయ లోక అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు.సత్వర న్యాయమే జాతీయ లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశ్యమని ఆయన చెప్పారు.కోర్టులో దీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న సివిల్,క్రిమినల్ కేసులను పరిష్కరించుకోవడానికి కక్షిదారులకు చక్కటి వేదిక లోక్ అదాలత్ అన్నారు.ఈకోర్టు పరిధిలో ఉన్న బ్యాంక్ కేసులు, బిఎస్ఎన్ఎల్, రెవిన్యూ కేసులను కూడా లోక్ అదాలత్ నందు పరిష్కరించబడుతాయని తెలిపారు.ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సత్యవేడు జ్యుడీషియల్ కోర్టు ఇన్చార్జి న్యాయమూర్తి గోపాలకృష్ణ కోరారు.

గరుడవాహనం పై స్వామి వారు

విశాలాంధ్ర-చిల్లకూరు: శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారు గురువారం రాత్రి గరుడవాహనం పై భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా వరగలి గ్రామానికి చెందిన యరటపల్లి శరణ్ కుమార్ రెడ్డి, సాయిప్రుధ్వీ రెడ్డి వ్యవహరించారు.

వెంగమాంబ రచనలు ఎందరికో స్ఫూర్తి : శ్రీ స్వరూపానందేంద్రస్వామిజీ

- ఘనంగా మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ 293వ జయంతి

విశాలాంధ్ర - తిరుమల : మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ శ్రీవారిపై అచంచలమైన భక్తి విశ్వాసాలు ప్రదర్శించి ఆంతరంగిక భక్త శిరోమణిగా గుర్తింపు పొందారని, తన కీర్తనలు ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచాయని విశాఖ శారద పీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్రస్వామిజీ పేర్కొన్నారు. మాతృ శ్రీ తరిగొండ వెంగమాంబ 293వ జయంతి ఉత్సవాలు గురువారం తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా శ్రీ స్వరూపానందేంద్రస్వామీజీ అనుగ్రహభాషణం చేస్తూ వెంగమాంబ తన సాహిత్యం, సంకీర్తనల ద్వారా అప్పట్లో సమాజంలో ఉన్న సమస్యలకు వ్యతిరేకంగా పోరాడి సంస్కరించారని తెలిపారు. సంసార ఆపేక్ష లేకుండా ఋషులు, మునులు ఏ విధంగా జీవించారో, అలా జీవించి శ్రీవారి అనుగ్రహాన్ని పొందినట్లు చెప్పారు.తాళ్ళపాక అన్నమాచార్యులవారు తన సంకీర్తనలతో శ్రీవారిని దర్శించారని, వెంగమాంబ సజీవ సమాధి తరువాత కూడా స్వామి ఆలయానికి దగ్గరగా ఉండి సేవిస్తున్నారన్నారు. వెంగమాంబ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నందుకు టీటీడీ ఈవో ధర్మారెడ్డిని స్వామిజీ అభినందించారు. అనంతరం సొరకాయల కృష్ణారెడ్డి రచించిన " వెంగమాంబ దాన శాసనాలు " గ్రంథాన్ని స్వామిజీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. తరువాత టీటీడీ జెఈవో సదా భార్గవి విశాఖ శారద పీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్రస్వామి స్వామీజీని, ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామిజీని శ్రీవారి ప్రసాదంతో సత్కరించారు. అనంతరం స్వామిజీ జెఈవోని శాలువాతో సత్కరించారు. ముందుగా సాయంత్రం 5.30 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు శ్రీవారి ఆలయం నుంచి ఊరేగింపుగా నారాయణగిరి ఉద్యానవ నంలోని శ్రీ పద్మావతి వేంకటేశ్వర పరిణయోత్సవ మండపానికి వేంచేపు చేశారు. సాయంత్రం 6 గంటలకు ఊంజల్‌సేవ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎస్వీ సంగీత నృత్య కళాశాల అధ్యాపకులు, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు తరిగొండ వెంగమాంబ యక్షగానం సంకీర్తనల గోష్ఠిగానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టుల సంచాలకులు డాక్టర్ విభీషణ శర్మ, శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, విజివో బాలిరెడ్డి, ఎస్వీ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపల్ ఉమా ముద్దు బాల, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో ఘనంగా శ్రీ నృసింహ జయంతి



విశాలాంధ్ర - తిరుమల : తిరుమల శ్రీవారి ఆలయంలో గురువారం సాయంత్రం నృసింహ జయంతి ఘనంగా జరిగింది. ప్రతి ఏటా వైశాఖ మాసంలో ఈ ఉత్సవం నిర్వహిస్తారు. శ్రీ యోగనరసింహస్వామివారి మూలమూర్తికి ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకం చేశారు.శ్రీవారి ఆలయ మొదటి ప్రాకారంలో గర్భాలయానికి ఈశాన్యం వైపున గల మండపంలో పడమరగా శ్రీ యోగ నరసింహస్వామివారి ఉప ఆలయం ఉంది. యోగముద్రలో ఉన్న ఈ విగ్రహాన్ని శాస్త్ర ప్రకారం రూపొందించారు. స్వామివారికి నాలుగు చేతులుంటాయి. పైభాగంలో ఉన్న చేతులలో శంఖుచక్రాలు కనిపిస్తాయి. కింది రెండు చేతులు ధ్యాననిష్టను సూచిస్తాయి. క్రీ.శ 1330 నుంచి క్రీ.శ 1360 మధ్య కాలంలో నిర్మితమైన ఈ ఆలయంలో శ్రీ రామానుజాచార్యుల వారు శ్రీ యోగ నరసింహస్వామివారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఇక్కడి స్వామివారు సగభాగం మానవ రూపంలోనూ, మరో సగభాగం శ్రీవారి అవతారమైన సింహం రూపంలోనూ ఉంటారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు వసంత మండపంలో మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు శ్రీ నరసింహ స్వామివారి పూజా నిర్వహించారు.

తరిగొండ వెంగమాంబకు పుష్పాంజలి

విశాలాంధ్ర - తిరుమల : మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ 293వ జయంతిని పురస్కరించుకుని తిరుమలలోని వెంగమాంబ బృందావనంలో గురువారం సాయంత్రం టీటీడీ అధికారులు పుష్పాంజలి సమర్పించారు.శ్రీవారిపై అచంచలమైన భక్తివిశ్వాసాలు ప్రదర్శించిన వెంగమాంబ 1730వ సంవత్సరంలో జన్మించారు. శ్రీ రాఘవేంద్రస్వామి, శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి లాగా తన బృందావనంలోనే 1817వ సంవత్సరంలో సజీవ సమాధి చెందారు. తిరుమలలో అన్నదానాన్ని ప్రారంభించినందుకు గుర్తుగా వెంగమాంబ పేరు ముందు మాతృశ్రీ అనే పదం చేరింది. శ్రీవారికి ఏకాంతసేవ సమయంలో అన్నమయ్య లాలి - వెంగమాంబ ముత్యాలహారతి నేటికీ కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య సంచాలకులు డాక్టర్ విభీషణ శర్మ, శ్రీ వెంగమాంబ వంశీయులు పాల్గొన్నారు.

జీవిత బీమా చేయండి

- జీవితాన్ని మలుచుకోండిఎంపీడీవో త్రివిక్రమరావు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : కేంద్ర ప్రభుత్వం ఎన్నో రకాల భద్రత పథకాలను అందిస్తోంది. వీటిల్లో పేదల కోసం కూడా కొన్ని పథకాలు అందుబాటులో ఉన్నాయి. జీవిత బీమా చేయండి జీవితాన్ని మలుచుకోండి ఎంపీడీవో త్రివిక్రమ రావు తెలిపారు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం పంచాయితీ కార్యదర్శులు, వివో లీడర్లు, సీసీలకు, జీవిత బీమా వాటి ఉపయోగాలు పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు , ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కొన్ని ప్రత్యేకమైన బీమా పథకాలను తీసుకువచ్చింది. వీటిల్లో ప్రధాన్ మంత్రి సురక్ష బీమా యోజన పథకం , ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం, ఈ రెండు పథకాలు ప్రజా ప్రయోజనం కొరకే అన్నారు ఇది ప్రమాదవశాత్తు గాయపడితే ఇన్సూరెన్స్ పథకం. అంటే పాలసీదారుడు ప్రమాదవశాత్తు మరణిస్తే.. వారి కుటుంబానికి ఆర్థిక భద్రత లభిస్తుంది.ప్రధాన్ మంత్రి సురక్ష బీమా యోజన పథకంలో చేరాలని భావించే వారు ప్రతి ఏటా రూ.20 చెల్లించాల్సి ఉంటుంది. ఇది ప్రమాద బీమా యోజన పథకం ఇందులో చేరితే చాలా తక్కువ ప్రీమియంతోనే అధిక ప్రయోజనం పొందొచ్చు. కేంద్రం అందిస్తున్న ఈ పథకంలో చేరాలని భావించే వారు 18 నుంచి 49 ఏళ్ల వయసు కలిగివారు 456 రూ చెల్లించాలి, ప్రధాన్ మంత్రి సురక్ష బీమా యోజన పథకంలో చేరడానికి అర్హులు. బ్యాంక్ అకౌంట్ ఉన్న వారు సులభంగా ఈ స్కీమ్‌లో చేరొచ్చు. నేరుగా మండల కేంద్రంలో ఉన్న సప్తగిరి గ్రామీణ బ్యాంక్, భారతీయ స్టేట్ బ్యాంక్,లలో 50 వయస్సు నుండి 70 నిండిన వారు 20 చెల్లించాలన్నారు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 2 లక్షల ప్రమాద బీమా లభిస్తుంది. లేదంటే ప్రమాదంలో శాశ్వత అంగవైకల్యం సంభవిస్తే.. అప్పుడు కూడా రూ. 2 లక్షలు లభిస్తాయి. పాక్షిక అంగవైకల్యం సంభవిస్తే అప్పుడు రూ.లక్ష వరకు అందిస్తారు. భీమా పథకంలో చేరి చేరి పొదుపు చేస్తే రూ. 2 లక్షల బెనిఫిట్ లభిస్తుంది. 18 వయసు నుండి 50 సంవత్సరాలు వరకు నాలుగు లక్షల రూపాయలు జీవిత బీమా లభిస్తుందన్నారు భీమా పథకంలో చేరవలసిన వారు ఆధార్ కార్డు బ్యాంకు ఖాతా పుస్తకం జిరాక్సులు అందించాలన్నారు, ఈ కార్యక్రమంలో సప్తగిరి గ్రామీణ బ్యాంకు మేనేజర్ ప్రతాప్, వెలుగు ఏపీఎం ఇందిర కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు,

వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి

విశాలాంధ్ర-పులిచెర్ల- కల్లూరు: పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు .ఆలయంలో ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. స్వామివారికి విశేషాలంకరణ చేసి అర్చనలు పూజలు జరిపారు.అనంతరం స్వామివారి కల్యాణోత్సవాన్ని వేదమంత్రాలతో కన్నుల పండుగగా జరిపారు. ఆలయ ప్రధాన అర్చకులు అనంత కుమారాచార్యులు లక్ష్మీనరసింహస్వామి జయంతి విశిష్టత గురించి భక్తులకు వివరించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఉభయదారులుగా కొంగర వారి పల్లెకు చెందిన సుధాకర్ పిళె,ప్రభాకర్ పిళె కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

గంజాయి రవాణాలో అగ్రస్థానంలో ఆంధ్ర రాష్ట్రం

విశాలాంధ్ర - పలమనేరు: ఒకప్పుడు దేశం మొత్తానికి ఆహారాన్ని అందించి అన్నపూర్ణగా నిలిచిన ఆంధ్రప్రదేశ్, జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక గంజాయి,మారకద్రవ్యాలు అక్రమ రవాణాకు హబ్ గా మారిందని మాజీ మంత్రి అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్ సీబీ) ప్రతి ఏటా విడుదల చేసే వార్షిక నివేదిక ప్రకారం గంజాయి రవాణాలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో కొనసాగుతోందని వెల్లడయిందన్నారు. 2021 లో దేశవ్యాప్తంగా 7.5 లక్షల కిలోల గంజాయిని అధికారులు సీజ్ చేస్తే దానిలో రెండు లక్షలకు పైగా గంజాయి కేవలం ఆంధ్రప్రదేశ్ లోనే పట్టుబడిందనిదేశంలో పట్టుబడిన మొత్తంతో పోలిస్తే ఇది సుమారు 26 శాతానికి పైగా ఉందని గణాంకాలు చెబుతున్నాయన్నారు. ప్రతిరోజు కొన్ని లక్షల టన్నుల గంజాయి ఆంధ్రప్రదేశ్ సరిహద్దులు దాటుతుంటే దాన్ని తరలించే వారిపై మాత్రం కేవలం 1775 కేసులు మాత్రమే పెట్టారని దీన్నిబట్టి చూస్తే వైసిపి నాయకులు గంజాయి మాఫియా కి ఏ విధంగా సహకరిస్తున్నా రనేది అర్థమవుతుంది అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ సంస్కృతి విపరీతంగా పెరిగిపోతున్నదని యువ తకు సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణం అని అన్నారు. ఇప్పటికే చాలా మంది యువతీ యువకులు నిరుద్యోగులై పని లేక భవిష్యత్తుపై ఆశలు సన్నగిల్లి డ్రగ్స్, మద్యానికి బానిసలై చివరకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల కల్పనలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఉద్యోగాలు ఎందుకు రావు అనే ప్రశ్నకు సమాధానం చెప్పే దమ్ము ఈ ముఖ్యమంత్రి కి లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం అనేది ప్రధాన విషయం కావాలని దీనిని ప్రతి ప్రభుత్వం బాధ్య తగా తీసుకోవాలన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ సమస్య చాలా పెరిగి oదని యువతే దేశానికి భవిష్యత్తు అయితే జగన్ రెడ్డి వారికి సరైన ఉద్యోగ అవకాశాలు కల్పిం చడం లేదని ఆయన వివరించారు. గతంలో 35 శాతం గా ఉన్న నిరుద్యోగుల సంఖ్య ప్రస్తుతం 73 శాతానికి గణాంకాలు చెబుతున్నాయన్నారు. అబద్ధపు బూటకపు మాటలు చెప్పి యువతను మోసం చేయడం తప్ప వైసిపి ప్రభుత్వం చేసింది ఏమీ లేదని రాష్ట్రంలో ఉన్న యువతకు ఉద్యో గాలు చూపించాల్సిన బాధ్యత వైసిపి ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. తెలుగుదేశం ప్రభు త్వం అధికారంలో ఉన్నప్పుడు పలు అంశాలలో రాష్ట్ర మొదటి స్థానంలో ఉండేదని పెట్టుబడులకు పాలన అంశాలకు సంబంధించి ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా ఉండేదన్నారు. కానీ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ వైఫల్యాలకు అండగా మారింద న్నారు. రాష్ట్రంలో పేదవాడు మరింత పేదవాడిగా మారుతుంటే, జగన్ రెడ్డి ఆస్తులు మాత్రం కోట్లకు కోట్లు పెరుగుతూ ఆయన బ్యాంకు బ్యాలెన్స్ అంతకంతకు పెరుగుతుంటే, రాష్ట్ర ఖజానా మాత్రం నానాటికి ఖాళీ అయి అప్పుల కోసం ఎదురు చూసే పరిస్థితి నెలకొందని దుయ్యబట్టారు.

మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర - గంగవరం: మండలంలోని మదర్ థెరిసా ఏంజెనీరింగ్ కళాశాలలో క్రికెట్ లేగ్ పోటీలు నీవహిస్తున్నట్లు కరెస్పాండెంట్ రవీంద్రబాబు, చైర్మన్ సునీల్ తెలిపారు.జిల్లా స్థాయిలో 32జట్లు పాల్గొంటున్నారని రాజేంద్ర రెడ్డి తెలిపారు. ఈనెల 7,8,9 తీదీల్లో కళాశాల ఆవరణలో క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి బహుమతిరూ.20వేలు ద్వితీయ బహుమతి రూ.15000గెలుపొందిన వ్యక్తులకు అందిస్తున్నట్లు తెలిపారు.

పలు కార్యక్రమాలకు హాజరైన మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లె : మండలంలో జరిగిన పలు శుభ కార్యక్రమాలకు మాజీ మంత్రి అమర నాథ రెడ్డి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి గురువారం హాజరయ్యారు. మండల టీడీపీ నాయకులు కొత్రేపల్లి ఆనంద్ సోదరుడి వివాహ కార్యక్రమానికి హాజరై వధూ వరులను ఆశీర్వదించారు. అదేవిధంగా బైరెడ్డిపల్లి మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు టి.ఎన్.కుప్పం గ్రామానికి చెందిన జే .సుధాకర్ గౌడ్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిషోర్ గౌడ,సుబ్రహ్మణ్యం శెట్టి తదితరులు పాల్గొన్నారు.

తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా జయరాం నాయుడు

విశాలాంధ్ర - కుప్పం : పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా కుప్పంకి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు జయరాం నాయుడు ను నియమిస్తూ రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జయరాం నాయుడు మాట్లాడుతూ. తనపై నమ్మకంతో పార్టీ అధిష్టానం జిల్లా స్థాయి పదవిని ఇచ్చినందుకు సంతోషంగా ఉందని, టీడీపీ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, మా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు గెలుపుకోసం అహర్నిశలు శ్రమిస్తామని అన్నారు. జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎన్నికైన జయరాం నాయుడిని స్థానిక టీడీపీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా కార్యకర్తలు నేతలు పాల్గొన్నారు.

హంస వాహనంపై శివపార్వతులు ఊరేగింపు

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని పేరుగాంచిన శ్రీ మృత్యుంజయశ్వర ఆలయం నందు 25 తేదీ నుండి మే 4వ తేదీ వరకు జరుగు ఉత్సవాల్లో భాగంగా గురువారం హంస వాహనంపై శివపార్వతులను ఆలయం నుండి పురవీధులు మరియు స్థానిక బస్టాండ్ నందు ఊరేగింపు జరిగాయి మేళ తాళాలు చెక్కల భజన్లు కోలాటం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మహిళలు పిండి దీపారాధన తో మొక్కుబడులను చెల్లించుకున్నారు స్థానిక బ్రాహ్మణులచే హంస వాహనంపై ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు గ్రామ పెద్దలు ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఎర్రచందనం దొంగలు అరెస్టు



విశాలాంధ్ర - గంగవరం:మండలంలోని జాతీయ రహదారిపై గురువారం ఎస్ ఐ ప్రతాప్ రెడ్డి వాహనాలు తనికీ చేస్తుండగా చెన్నై వైపు నుండీ బెంగుళూరు వైపు వెళుతున్న కార్ ఆపి తనికీ చేయగా అందులో నాలుగు ఎర్రచందనం దుంగలు సుమారు రెండు లక్షల రూపాయలు విలువ ఉన్నట్లు పోలీస్ తెలిపారు. ఎర్రచ్చందన దుంగలతో సహా కారును స్వాదినం చేసుకొని కేసునమోదు చేసినట్లు తెలిపారు.

ఈతకు వెళ్లి యువకుడు మృతి

విశాలాంధ్ర - గంగవరం: మండలంలోని సాయిగార్డెకు చెందిన యువకుడు ఈ తక్కువేళ్ళి మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. రఫీ 21సం చెరువులో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతిచెందాడుస్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తెలించారు.

ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

---- ఎమ్మెల్యేకి సిపిఐ వినతి ----

విశాలాంధ్ర- చిత్తూరు: చిత్తూరు నియోజకవర్గంలో నిరుపేదలైన ఎస్సీ,ఎస్టీ,బీసీ ,మైనార్టీల నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని చిత్తూర్ ఎమ్మెల్యే శ్రీనివాసులకు సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజ్ గురువారం వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో 2018 సంవత్సరంలో తేనె బండ గ్రామ లెక్క దాకల సర్వే నెంబర్ 285 ప్రభుత్వ భూమిలో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలు 30, 40 వేల రూపాయలు ఖర్చుపెట్టి పక్క పునాదులు వేసుకుంటే సుమారు ఒకటిన్నర సంవత్సరం సంబంధిత అధికారులు పట్టించుకోకపోగా 2019 సంవత్సరంలో అప్పటి తహసిల్దారు తన సిబ్బందితో వచ్చి నిరుపేదలు వేసుకున్న పునాదుల స్థలంలో ప్రభుత్వానికి సంబంధించిన ఆఫీసులు కడుతున్నం మీరు ఇక్కడి నుండి ఖాళీ చేయండి మీకు వేరే చోట ఇళ్లస్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి జెసిబిల ద్వారా తొలగించడం జరిగిందన్నారు. నష్టపోయిన నిరుపేదలకు అప్పటి తాసిల్దార్ జగనన్న కాలనీలో ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని అప్పటి నగరపాలక సంస్థ కమిషనర్ కు రాతపూర్వకంగా తెలియజేయడంతో నగరపాలక సంస్థ కమిషనర్ లబ్ధిదారులను గుర్తించి ఆన్లైన్ ద్వారా ఐడి నెంబర్లను గుర్తించి తాసిల్దార్ కార్యాలయానికి పంపడం జరిగిందని. తాసిల్దార్ కూడా ఆన్లైన్ ద్వారా లబ్ధిదారులను గుర్తించి ఐడి నెంబర్లు ఇచ్చిన గత రెండు సంవత్సరాలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్న సమస్య పరిష్కారం కాలేదన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు కడతామని అధికారులు చెప్పిన స్థలంలోనే నిరుపేదలు కడగాళ్లు తొలగించిన స్థలంలోనే కార్పొరేటర్లు, ధనవంతులు, కొంతమంది పలుకుబడి కలిగిన వారు భవనాలను నిర్మించుకున్న, స్థలాలను కబ్జాలు చేసిన అధికారులు పట్టించుకోలేదని ఎమ్మెల్యేకి విన్నవించారు . ఎమ్మెల్యే స్పందించి ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేత మనీ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులమంటూ మోసాలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు

విశాలాంధ్ర - వి.కోట : పోలీసులమంటూ యూనిఫాంలు ధరించి మోసాలకు పాల్పడుతున్న కర్నాటక ప్రాంతానికి చెందిన అయిదుగురు మోసగాళ్లను గురువారం మండల పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా పరిధిలో జరుగుతున్న దోపిడీలపై నిఘా ఉంచిన స్థానిక ఎస్సై రాంభూపాల్ బృందం స్థానిక పత్రపల్లి చెక్పోస్టు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో కర్నాటక రాష్ట్రం కేజీఎఫ్ వైపు నుంచి వి. కోటకు వస్తూ పోలీసులను చూసి పారిపోయి ప్రయత్నం చేయగా ఎస్సై రాంభూపాల్ సిబ్బంది వారిని అదుపులోకి తీసుకొన్నారు. అనంతరం చేపట్టిన విచారణలో నిందితుల నుండి వివరాలను సేకరించిన స్థానిక అర్బన్ సిఐ ప్రసాద్ బాబు తెలిపిన సమాచారం మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలమనేరు డీఎస్పీ సుధాకర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కర్నాటక రాష్ట్రం కోలారు జిల్లా ముళబాగిల్ ప్రాంతానికి చెందిన శివన్న అనే వ్యక్తి రియల్ ఎస్టేట్ వ్యాపారం లో నష్టపోయి ఈజీ మనీ కోసం మోసాలకు పాల్పడే వాడని గతంలో పుంగనూరు కు చెందిన ఓ వ్యక్తి కి మేలు జాతి కుక్క పిల్లలు ఇస్తానని నమ్మబలికి ఎవరూ లేని నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతానికి తీసుకెళ్లి ఎక్సైజ్ పోలీసునంటూ రూ 50 వేలు దోచుకున్న సంఘటన లో జైలుకెళ్లాడని అనంతరం కర్నాటక రాష్ట్రం ముళబాగిల్ లో మరో వ్యక్తి వద్ద రూ, ఏడు లక్షల తీసుకొని మోసాలకు పాల్పడుతున్న శివన్న జైళ్లకు వెళుతూ జైళ్లలో తోటి దొంగలతో పరిచయాలు పెంచుకొని ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల్లో చేస్తున్న మోసాలు బయటకు వచ్చాయి. దీంతో అతనితో పాటు మోసాలకు పాల్పడుతున్న బెంగళూరు కు చెందిన డానియల్, ముళబాగిల్ కు చెందిన జమీర్ బాషా, కోలారు కు చెందిన ఎస్. ఇమ్రాన్, అలాగే డి. యం. వెంకటేష్ శెట్టి లను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు పేర్కొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి పై దృష్టి సారించాలి...

విశాలాంధ్ర - వి. కోట : మండలంలోని అన్ని గ్రామాల్లో అధికారులు అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని ఎంపీపీ యువరాజ్ కోరారు. గురువారం మండలంలో నిర్వహించిన సర్వ సభ్య సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు తో పాటు గ్రామాల్లో కనీస సౌకర్యాలు మెరుగు పరిచేందుకు సిద్ధంకావాలన్నారు. అనంతరం సమస్యల పై ఆరా తీయగా యాలకల్లు పంచాయతీ పరిధిలో సర్వేయర్ అందుబాటులో లేదని ఆ పంచాయతీ ఎంపీపీ దృష్టికి తెచ్చారు.రేషన్ కార్డుల మార్పులు చేర్పులకు ఈకేవైసిలో తలెత్తే సమస్యలు పరిష్కరించాలి పెద్దభరిణేపల్లి సర్పంచ్ శ్రీనివాసులు కోరారు. మండల కేంద్రంలోని భారత్ నగర్ ప్రాంతంలో చౌక బియ్యం సరఫరా పంపిణీ వాహనదారుడు సరిగా సహకరించడం లేదని వైస్ ఎంపీపీ తమీం ఖాన్ సభాద్యక్షుడికి తెలిపారు. వేసవిని దృష్టి లో పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి బోరు మోటార్లు రిపేర్లు జరగడం సహజమని గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న చేతి పంపులు వాడకం లోకి తీసుకొచ్చేందుకు అవసరం ఉన్నచోట రిపేర్లు చేసి వినియోగంలోకి తేనున్నట్లు ఆర్డబ్ల్యుఎస్ ఏఇ తెలిపారు. యాలకల్లు పంచాయతీ లోని సయ్యద్ నగర్ కు నీళ్లట్యాంకు కావాలని సర్పంచ్ కోరారు. మండలంలో సుమారు వంద స్కూళ్లలో నాడు నేడు మనబడి పనులు జరుగుతున్నాయని తెలియజేసిన ఎంఇఓ చంద్రశేఖర్ మేస్త్రీ లు అందుబాటులో లేక కొన్ని చోట్ల, కూలి ఒప్పందం సరిపోక కొన్ని చోట్ల పనులు నిలిచిపోయాయన్నారు.అయితే స్కూళ్లలో. జరుగుతున్న పనుల్లో సర్పంచుల కు ప్రాధాన్యం ఇవ్వడం లేదని సమస్యలు వస్తే మాత్రం పరిష్కారం చేసేందుకు సర్పంచులు కావాలా..? అని కొంత మంది సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. పియం కిసాన్ కు ఈకేవైసి తప్పనిసరిగా చేసుకోవాలని వ్యవసాయాధికారి రాజ్యలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో ఏవో. యువరాజ్, లక్ష్మణ్ రెడ్డి, తమీం ఖాన్, శ్రీరాములు రెడ్డి, గౌస్, తహసీల్దార్, ఎంపీడీవో,సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

నాడు -నేడు పనులను వేగవంతం చేయండి

విశాలాంధ్ర - కార్వేటినగరం: ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాడు నేడు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సర్వశిక్షణ అభియాన్ ఈఈ మదుసూధన్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్కేఎస్సార్ జూనియర్ కళాశాల, ఆర్కేఎస్సార్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ రాన్ను విద్యా సంవత్సరంలోపు నాడు - నేడు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యతతో కూడిన పనులు చేయాలని. రన్నింగ్ వాటర్తో కూడిన టాయిలెట్లు నిర్మాణం చేయాలని సూచించారు. నాడు- నేడు పనులకు ప్రభుత్వం వెంటనే చెల్లిస్తున్నాయని గుర్తు చేశారు. నాడు నేడు పనులు చేపడుతున్న పాఠశాలల హెచ్ఎంలు పనులపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతా లోపం లేకుండా చూడాలని పేర్కొన్నారు. ఆయన వెంట ఎస్ఎస్ఏ ఎఈ నాగభూషణం, ఆయా పాఠశాలల హెచ్ఎంలు పలువురు ఉన్నారు. నాడు-నేడు హామిలను పరిశీలిస్తున్న ఎస్ఎస్ఏ ఈఈ మధుసూధనరావు

ఎ.పి.యు.డబ్ల్యూ.జే ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శిగా ప్రశాంత్, రోహిత్ ఏకగ్రీవం

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం నియోజకవర్గం ఎ.పి.యు.డబ్ల్యూ.జే ఎలక్ట్రానిక్ మీడియా ఎన్నికలను స్థానిక ప్రెస్ క్లబ్ నందు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో రాజ్ న్యూస్ రిపోర్టర్ ప్రశాంత్ అధ్యక్షుడుగా, 99 టీవీ రిపోర్టర్ రోహిత్ కార్యదర్శిగా , ఎచ్.ఎం.టీ.వి రిపోర్టర్ కుమార్ లను ఉపాధ్యక్షులుగా మిగతా కమిటీ సభ్యులు అందరినీ ఏకగ్రీవం గా ఎ.పి.యు.డబ్ల్యూ.జే ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన సందర్భంగా వారికి సభ్యులు ఘనంగా దుశ్శాలువలు కప్పి, పూల మాలలతో సన్మానించారు. ఎ.పి.యు.డబ్ల్యూ.జే ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ అధ్యక్షుడు ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి రోహిత్ లు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమస్యలైన హౌసింగ్, విద్య, వైద్యం తదితర సమస్యలపై పోరాడి నియోజకవర్గం లోని జర్నలిస్టులకు న్యాయం చేస్తామని హామీఇచ్చారు. ఈ సమావేశానికి నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు అందరూ హాజరయ్యి ఎన్నికలను విజయవంతంగా నిర్వహించారు.

కర్ణాటకలో ఎన్నికల దృష్ట్యా సరిహద్దు గ్రామాల్లో అవగాహన

విశాలాంధ్ర పెద్దపంజాణి: కర్ణాట రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో కర్ణాటక రాష్ట్ర బార్డర్ సమీప పెద్దపంజాణి మండల గ్రామ ప్రజలకు పెద్దపంజాణి ఎస్సై టి శ్రీనివాసులు అవగాహన కల్పించారు మండల సరిహద్దు రాజువల్లి గ్రామంలో ప్రజలకు కర్ణాటక రాష్ట్రంలో జరగబోవు ఎన్నికల్లో దొంగ ఓట్లు వేసేందుకు వెళ్లకూడదని,అలా వెళ్లిన వారి పైన శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఆధ్వర్యంలో సరిహద్దు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే గత ఎన్నికల సమయంలో ఎన్నికల విధులకు ఆటంకం కలిగించిన 9 మందిని స్థానిక తహసీల్దార్ ఎదుట హాజరు పరిచినట్లు ఎస్సై టి.శ్రీనివాసులు తెలిపారు.

గో జాతిలో పుంగనూరు జాతి అంటే అతి ప్రాముఖ్యత

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ అర్చకులు దాము సుధాకర్ గంగిరెడ్డి కృష్ణప్ప పుంగనూరు చెందిన పశువులను ముచ్చటగా ఉంటాయని మేత వెయ్యడంలో సులువైన పద్ధతిలో పెంచుకోవచ్చని ప్రతి ఇంటి వద్ద రెండు ఆవులు పెట్టుకున్నారు అలాగే మండలంలో కూడా దాదాపు 300 నుంచి 400 పుంగనూరు జాతి పశువులను పెంచుతున్నారు వీటి పాల వల్ల బీపీ షుగర్లు రావని వెన్న శాతం అధిక సంఖ్యలో ఉంటుందని పుంగనూరు జాతి పశువులపై గ్రామాల్లో ఎక్కువ పాడి రైతులు ఒకటి రెండు పెట్టుకుని పెంచుతున్నారు కొందరైతే ఇళ్లలోని పెట్టుకొని పెంచుతున్నారు పశు వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ రైతులను ఉద్దేశించి పుంగనూరు జాతి పశువుల్లో వ్యాధి లక్షణాలు తక్కువగా ఉంటాయని పాల వల్ల ఆరోగ్యానికి మంచిదని చిన్నపిల్లలకు మంచి పుష్టికరమైన పాలని ఆయన తెలిపారు.

మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల7,8,9 నజరగనున్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర - పలమనేరు : యువతలో క్రీడా స్ఫూర్తి ఔన్నత్యాన్ని పెంపొందించడానికి నిర్వహించే కార్యక్రమంలో మదర్ తెరిసా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నా లజీ ముందంజలో ఉండడం అనవా యితీ అందులో భాగంగా కళాశాల యాజమాన్యం ఈనెల 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు మదర్ తెరిసా క్రికెట్ ప్రీమియర్ లీగ్ ను నిర్వహించనున్నట్లు కళాశాల కరస్పాండెంట్ రవీంద్రబాబు, చైర్మన్ ఎం ఆర్ సునీల్ ప్రసంగిస్తూ పాల్గొనే జట్లు తమ ప్రతిభ పాట వాలను ప్రదర్శించి ప్రథమ ద్వితీయ బహుమతులను కైవసం చేసుకోవాలని కోరారు.అనంతరం అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... మన జిల్లాతో పాటు వివిధ జిల్లాల నుంచి 32 జట్లు పాల్గొం టున్న ట్లు తెలిపారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో క్రికెట్ లీగ్ కు చెందిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి విభాగాదిపతులైన కృష్ణారెడ్డి, లోకేష్ కార్యక్రమ నిర్వాహకులుగా వ్యవహరించనున్నారు.అధ్యాపక అధ్యాపకేతర బృందాలు క్రీడాకారులకు వసతులతో పాటు అన్ని సదుపాయాలు సమకూర్చుతున్నారు.ప్రతిష్టాత్మకంగానిర్వహించే ఈ క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రథమ బహుమతి 20వేలు ద్వితీయ బహుమతి15 వేలు రూపాయలు నిర్వహించారు.

పంటపొలాలపై గుంపుఏనుగుల దాడి

విశాలాంధ్ర - పలమనేరు :పలమనేరు రూరల్ మండలంలోని జల్లిపేట గ్రామంలో బుదవారం రాత్రి గుంపు లోని 6 ఏనుగులు జల్లిపేట గ్రామానికి చెందిన వాసు అనే రైతు మామిడి వనస చెట్లను.ప్రవీణ్ కుమార్ అనే రైతుకు చెందిన బెండ మామిడి చిక్కుడు వెంకట్రమణారెడ్డి అనే రైతుకు చెందిన 1ఎకరా వరిపంట ఉషా అనే రైతుకు చెందిన అరటి మామిడి రెడ్డెప్పరెడ్డి అనే రైతుకు చెందిన టమేటా పంటలను అర్ధరాత్రి సమయంలో దాడి చేయడంతో పొలాలవద్ద నివాసముంటున్న వాసు అనే రైతు ఇంటి దగ్గరకు వచ్చి మామిడి తొటలో కొమ్మలను విరుస్తున్న సమయంలోఏనుగుల శబ్దా లకు అక్కడున్న రైతులు మేల్కొని భయభ్రాంతులకు గురై పొలాల్లో అగ్గిమంటలు వేస్తూ వెంటనే ఫారెస్ట్ అదికారి రమేష్ కు సమాచారం అందించారు. ఆయన వెంటనే సిబ్బందితో గ్రామానికి చేరుకుని అక్కడున్న ఏనుగులను అడవిలోనికి మళ్ళించడానికి విశ్వ ప్రయత్నం చేశారు. కానీ ఏను గులు ఏ మాత్రం లెక్కచేయకుండా పంటలపైనే తిరుగుతూ అష్టకష్టాలు పడిపండించిన పంటలు ఏనుగులు ధ్వంసం చేశాయి.ఫారెస్ట్ అధికారులుఅతి కష్టం మీద తెల్లవారుజామున అడవిలోనికి ఏనుగులను మళ్ళించారు. మళ్ళీ రాత్రికి ఎటువైపు ఎన్ని ఏనుగులు వస్తాయోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

రైతు భరోసా కేంద్రం సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక ఆర్డీవో కార్యాలయంలో గురువారం పలమనేరు డివిజన్ పరిధిలోని ఏడు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు రైతు భరోసా కేంద్రం సిబ్బందికి సహాయ వ్యవసాయ సంచాలకులు అన్నపూర్ణాదేవి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఖరీఫ్ ప్రణాళికల పై సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. రాబోవు ఖరీఫ్ కాలంలోచేపట్టబోయే విత్తన ఎరువుల ఆర్.బి.కెల వారీగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని తదనుగుణంగా తగినంత ఎరువులు విత్తనాలను సిద్ధం చేసుకోవాలి అదేవిధంగా రైతులకు అవసరమైన పంట రుణాలను బ్యాంకుల ద్వారా అందేలా వారికి సహకరించాలి ప్రస్తుత జలుగా జనుము మండలాలకు వచ్చిన వెంటనే రైతులకు పంపిణీ చేపట్టాలనిసూచించారు.ప్రభుత్వ పథకాలు పొలంబడి జాతీయ ఆహార భద్రతా పథకం చిరుధాన్యాల ప్రోత్సాహకం వంటి వాటిపై రైతు భరోసా కేంద్రం సిబ్బందికితెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో గీతా కుమారి,సంధ్యా, అమృతవల్లి, అపోజి, నాగరాజ,అమృత,రైతు భరోసా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అత్యంత వైభవంగా శ్రీ ప్రసన్న తిమ్మరాయస్వామి కల్యాణోత్సవం

విశాలాంధ్ర - కుప్పం: అత్యంత అంగరంగ వైభవంగా శ్రీ ప్రసన్న తిమ్మరాయస్వామి కల్యాణోత్స వంను జయరాం నాయుడు ఆధ్వర్యం లో గుడిపల్లి మండలం పొగురు పల్లి లో ఘనంగా నిర్వహించారు. గ్రామస్థులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కళ్యాణోత్సవ కార్యక్రమంలో గ్రామస్థులు, శ్రీ ప్రసన్న తిమ్మరాయస్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గన్నారు.

చిత్తూరులో అగ్ని ప్రమాదం

- భారీగా ఆస్తి నష్టం

విశాలాంధ్ర- చిత్తూరు : చిత్తూరు నగరం దర్గా చౌక్ వద్ద ఉన్న సోఫా గోడౌన్లో గురువారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా చెలరేగిన మంట లు క్షణాల్లో గోడౌన్ అంతా వ్యాపించాయి. దీంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు హుటాహుటిన వెలుపలికి రావడంతో ప్రాణ నష్టం తప్పింది. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ఒక్కసారిగా భారీగా మంటలు చెలరేగడంతో స్థానికులు హ డలిపోయారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాక సిబ్బందితోపాటు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మంటలు చుట్టుపక్కల ఇండ్లకు వ్యాపించకుండా స్థానికులను అప్రమత్తం చేశారు. ఈ మార్గం గుండా వచ్చే వాహనాలను పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా దారి మళ్ళించారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా చెలరేగిన మంటలకు పెను గాలులు తోడవడంతో క్షణాల్లో మంటలు వ్యాపించాయి. చిత్తూరు చెందిన అగ్నిమాకు యంత్రాల ద్వారా మంటలను నియంత్రించడం సాధ్యం కాకపోవడంతో పాకాల నుంచి కూడా అగ్నిమాపక యంత్రాలను తీసుకొచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు . ఈ గోడౌన్ లో నిల్వ ఉన్న సుమారు కోటి రూపాయలు విలువచేసే సోఫా సామాగ్రి అగ్నికి ఆహుతి అయింది. సంఘనాస్థలాన్ని చిత్తూర్ ఆర్డీవో రేణుక చిత్తూర్ డిఎస్పి శ్రీనివాస్ మూర్తి లు పరిశీలించి ప్రమాద గల కారణాలపై ఆరా తీశారు.

జైల్లో శాఖ మహిళా ఉద్యోగిని ఆత్మహత్య

విశాలాంధ్ర -చిత్తూరు :జిల్లా జైల్లో శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న మహిళా ఉద్యో గిని ఆత్మహత్య చేసుకుంది. తాను నివాసముంటున్న క్వార్టర్స్ లోనే ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని మృతి చెందింది. చిత్తూరు వన్ టౌన్ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చిత్తూరు నగరంలోని మిట్టూరులో ఉన్న జిల్లా శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న బాలాజీ కొంతకాలం క్రితం అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఆయన మృతితో బాలాజీ భార్య దాక్షాయినికి జూనియర్ అసిస్టెంట్ గా ప్రభుత్వం ఉద్యోగం కల్పిం చింది. ఈమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. జైల్లో శాఖ ఆవరణలోనే ఉన్న క్వార్టర్స్ లో దాక్షాయని నివాసముంటుంది. ఈ నేపథ్యంలో గురువారం ఇంట్లోనే ఫ్యాన్ కు దాక్షాయిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న వెంటనే చిత్తూరు వన్ టౌన్ ఎస్ఐ వసంతకుమారి , సిబ్బంది చేరుకుని మహిళా ఉద్యోగిని మృతికి గల కారణాలను ఆరా తీశారు. తన జన్మదినో త్సవం రోజున దాక్షాయిని ఆత్మహత్య చేసుకోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సహచర ఉద్యోగుల నుంచి వేధింపుల ఉన్నాయా లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే విషయాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు చిత్తూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - పలమనేరు : మున్సిపల్ కార్మికుల సమావేశం గురువారం మధ్యాహ్నం పార్కులో జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు యస్. నాగరాజు పలమనేరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు మద్దెల సుబ్ర హ్మణ్య, పలమనేరు పట్టణ ఏఐటియుసి కార్య దర్శి బుర్ర మంజునాథ్ బాబులు మాట్లాడుతూ... పలమనేరు మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని కార్మికుల సమస్యలను గుర్తించి మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్మికుల చేత పాత పద్ధతి ద్వారా పనిచేసే విధంగా కమిషనర్ చర్యలు తీసుకోవాలని కోరారు.పలమనేరు పట్టణం విస్తీర్ణం పెరు గుతున్న దృష్ట్యా సిబ్బంది పెరగకపోవడంతోకార్మికులు అధిక పని భారాన్నిమోయవలసి వస్తుం దని వాపో యారు. తమ పరిధిలోని సమస్యలను పరిష్కరించడంలో జాప్యం జరుగుతున్నదని తెలిపారు.పట్టణ విస్తీర్ణం పెరిగినందువల్ల అదనపు సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పనిముట్లు సరఫరా చేయకపోవ డంతో కార్మికుల ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పుష్ కాట్ డస్ట్ బిన్ లేకపోవడం ఇబ్బందిగా ఉన్నదన్నారు.పారిశుద్ధ్య ఔట్సో ర్సింగ్ కార్మికులకు ప్రతి సంవత్సరం ఇవ్వా ల్సిన యూనిఫారం ఆప్రాన్ చెప్పులు నూనె సోపులు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. మున్సిపల్ పరిస్థితి కార్మికులకు పారిశుద్ధ్యం ఔట్సోర్సింగ్ కార్మి కులకు సెలవులు ఉన్నప్పటికీ కార్మికులకు సెలవులు ఇవ్వక పోవడం అన్యాయం అన్నారు. రాజకీ య వేదింపులను అరికట్టాలని డిమాండ్ చేశారు.కార్మికుల న్యాయమైన సమస్యలను మున్సిపల్ కమిషనర్ జోక్యం చేసుకొని న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఏఐటియుసి నాయకత్వంలో దశల వారిగా ఆందోళనకార్యక్రమం చేపట్ట వలసి వస్తుందని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

ఎమ్మెల్యే గారూ...!
శివరామపురం సమస్యలు పరిష్కరించండి
-బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం రౌతుసూరమాల పంచాయతీ పరిధిలోని శివరామపురం ఎస్సీ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని తెలుగుదే శం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి డిమాండు చేశారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగం గా గురువారం ఆయన శివరామపురం ఎస్సీ కాలనీలో పర్యటించారు. శివ రామపురం ఎస్సీ కాల నీ వాసులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి పూలు పరచి ఘన స్వాగతం పలికారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుస ుకున్నారు. స్థానికులు తమ సమస్యలను ఆయ నకు వివరించారు. వైసీపీ అధికా రంలోకి వచ్చాక తమ సమస్యలు గురించి ఎవ రూ పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. ఈ సందర్భంగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప..వైసీపీ అధికారంలోకి వచ్చాక శివరామ పురంలో ఏ ఒక్క అభివృద్ధి పని చేయలేదన్నారు. దళితులకు గతంలో నిర్మిం చిన ఇళ్లు శిథిలావస్థకు చేరుకున్నప్పటికీ వారికి కొత్త ఇళ్లు నిర్మించ ఇవ్వడానికి వైసీపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలూ తీసుకోలేదన్నారు. శివరామపురంలో విద్యుత్ వీధి దీపాలు లేక పోవడంతో రాత్రి వేళలో జనం బయటకు రావ డానికి భయపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ గ్రామానికి రోడ్డు కూడా నిర్మించలేదని ఆయన వాపోయారు. కొంతమంది దళితులకు రేషన్ కార్డులు, ఓటరు కార్డులు లేవన్నారు. మరికొంతమందికి పక్కా గృహాలు లేక పోవడంతో పూరి గుడిసెల్లో నివాసం ఉండాల్సి వస్తోందన్నారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి ఈ సమస్యలపై స్పందించక పోవడం బాధాకర మన్నారు. ఇకనైనా ఆయన స్పందించి శివరామపురం దళిత కాలనీలో సమస్యలు పరిష్కరించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి పని కల్పించండి

విశాలాంధ్ర పెళ్లకూరు: పెళ్లకూరు మండలంలోని నెల బల్లి గ్రామంలో ఉపా ధి హామీ వనులను, ఉపాధి హామీ పథక సంచాలకులు, శ్రీనివాస ప్రసాద్ ఆక స్మిక తనిఖీ నిర్వహించారు. పని వివరాలు, ఎంత సమయం పని చేస్తు న్నారు, ఎంత వస్తుంది అన్న విషయాన్ని కూలీల దగ్గర అడిగి తెలుసు కు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుచూ అర్హత కలిగిన ప్రతి కుటుం బానికి వంద రోజులు పని కల్పించాలని, ప్రతి ఒక్కరికి రోజు 272 రూపా యలు వచ్చేలా మార్కింగ్ ఇచ్చి పని చేయించాలని ఉపాధి హామీ సిబ్బందికి సూచనలిచ్చారు, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున, సమయపాలన పాటి ంచి పనులు చేయాలని, ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, తాగునీటి సౌకర్యముతో పాటు ఫస్ట్ ఎయిడ్ కిట్టు అందుబాటులో ఉండేలా చూసుకో వాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ఈసీ బోస్ శేఖర్, గోవర్ధన్, వెంకటేశ్వర్లు ,తిరుపాలు , మే ట్లు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న పోలీసులు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండలం పోటుపాలెం కూడలి సమీపంలో చెక్ పోస్ట్ వద్ద గురువారం ఉదయం రోడ్డు ప్రమాదం సంబంధించింది. రమేష్ అనే వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 108 కు సమాచారం ఇవ్వగా అందుబాటులో లేకపోవడంతో 100కు కాల్ చేసి సమాచారం అందించారు. చిల్లకూరు పోలిస్టేషన్లో డ్యూటీలో ఉన్న రాంబాబు వెంటనే ఘటన స్థలానికి వెళ్లి తమ పరిధికాక పోయినా మానవత్వంతో స్థానికుల సహాయంతో తన మోటార్ బండిపై ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సకాలంలో ఆస్పత్రికి తరలించడంతో ప్రాణగండం తప్పింది. రాంబాబు వెంటనే రమేష్ కుటుంబ సభ్యులకు అందించారు.

అల్లూరయ్యపై చీటింగ్ కేసు

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తి పురపాలకశాఖ కార్యాలయంలో జూని యర్ అసిస్టెంటుగా పని చేస్తున్న అల్లూరయ్యపై చీటింగ్ నమోదు చేసినట్లు రెండవ పట్టణ సీఐ మల్లికార్జున గురువారం తెలిపారు. శ్రీకాళహస్తి ఇన్ ఛార్జి తహసీల్దారు రూప్ చంద్ ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశామన్నారు. శ్రీకాళహస్తి పట్టణ శివారులోని రాజీవ్‌నగర్ కు సంబంధించిన 1621 పట్టాలను అల్లూరయ్య నుంచి అధికారులు స్వాధీనం చేసుకున్న సంగతి పాఠకులకు తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మల్లికార్జున తెలిపారు. అక్రమాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించమని ఆయన చెప్పారు.

ప్రణీత్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి : పీడీఎస్యూ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు సమీపంలోని వంబలేరు నీటిగుంటలో బీటెక్ విద్యార్థి అనుమాదస్పదంగా మృతి చెందడం పట్ల సమగ్ర విచారణ చేపట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం సభ్యులు గురువారం మధ్యాహ్నం గూడూరు రూరల్ సీఐ దశరథరామారావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్యూ జిల్లా అధ్యక్షుడు ఎం. సునీల్ మాట్లాడుతూ బీటెక్ విద్యార్థి ప్రణీత్ చాలా మంచివాడన్నారు. చనిపోయేంత పిరికివాడు కాదన్నారు. ఎటువంటి రాజకీయ తొత్తులకు లొంగకుండా పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ టీఆర్ఎస్ సంఘం వేణు రెడ్డి, ప్రణీత్ స్నేహితులు కార్తీక్, వాసు, చరణ్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు రాంరాం..!

----- శ్రీకాళహస్తిలో అధికార పార్టీకి భారీ ఎదురు దెబ్బ -----

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీనాయుడు వైసీపీకి రాం రాం చెప్పేసినట్లే. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎస్సీవీనాయుడు ఈ నిర్ణయం తీసుకోవడం అధికార పార్టీకి భారీ ఎదురు దెబ్బ తగలనుంది. గత కొంతకాలంగా మౌనంగా ఉన్న ఎస్సీవీనాయుడు తన జన్మదినం సందర్భంగా బుధవారం మనోగతం బయట పెట్టారు. తన జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కటౌట్లలో ఏ రాజకీయ పార్టీకి చెందిన నేతల ఫోటోలు వేయకుండా తాను తటస్థంగా ఉన్నానని అందరికీ సంకేతాలు పంపారు. ఈ పరిణామం శ్రీకాళహస్తి రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఇప్పటికే శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు సత్రవాడ మునిరామయ్య వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీ నాయుడు శాసనమండలి పదవిపై ఎంతో ఆశతో ఉండేవారు. 2019లో జరిగిన ఎన్నికల సమయంలో వైసీపీ అధిష్టానం శాసనమండలి పదవి ఇస్తామని ఈయనకు హామీ కూడా ఇచ్చింది. దీంతో ఎస్సీవీ అనుచర వర్గం మొత్తం తెలుగుదేశం పార్టీ వీడి వైసీపీలో చేరి... ఆ పార్టీ విజయానికి కృషి చేసింది. అయితే ఎన్నికల తరువాత అధిష్టానం ఇచ్చిన హామీ నెరవేర్చలేదు. మొదటి పర్యాయంలోనే ఎస్సీవీకి శాసనమండలి సభ్యులుగా ఇస్తారని ముమ్మరంగా ప్రచారం జరిగింది. అప్పట్లో వైసీపీ అధిష్టానం ఈయనకు మొండి చెయ్యి చూపించింది. రెండవ పర్యాయమైనా అధిష్టానం తనకు న్యాయం చేస్తుందని ఆయన ఎదురు చూశారు. అయితే రెండవ సారి కూడా వైసీపీ అధినేత జగన్ ఈయనకు మొండి చెయ్యి చూపారు. ఈయనను కాదని తెలుగుదేశం పార్టీ నుంచి వైసీపీలో చేరిన తిరుపతి రష్ ఆస్పత్రి అధినేత డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యంకు స్థానిక సంస్థల విభాగంలో శాసనమండలి పదవి ఇచ్చారు. వైసీపీ అధిష్టానం ఇలా అవమాన పరచడంతో ఎస్సీవీ నాయుడు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. శాసనమండలి ఎన్నికలు ముగిసి మూడు మాసాలు అయినా ఎస్సీవీ నాయుడు ఎక్కడా వైసీపీకి వ్యతిరేకంగా మాట్లాడలేదు. వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు కూడా ఎక్కడా ప్రకటిం చలేదు. దీంతో పెద్దాయన వైసీపీలోనే కొనసాగుతారని అందరూ భావించారు. అందుకే ఆయన అనుచరవర్గం కూడా ఎక్కడా వైసీపీకి వ్యతిరేక ప్రకటనలు చేయలేదు.జన్మదినం వేడుకల్లో.మాజీ శాసనసభ్యులు ఎస్సీవీనాయుడు జన్మదినం వేడుకలు ఈ నెల 3వ తేదీ బుధ వారం శ్రీకాళహస్తిలో ఘనంగా జరిగాయి. ఎస్సీవీ నాయుడు జన్మదినం పురస్కరించుకుని అనుచరవర్గం పెద్ద ఎత్తున పత్రికలకు ప్రకటనలు ఇచ్చారు. శ్రీకాళహస్తిలో ఎక్కడ చూసినా కటౌట్లు ఏర్పాటు చేశారు. అయితే ఈ ప్రకటనలు, కటౌట్లలో ఎక్కడా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటో కానీ... దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫోటో కానీ... వైసీపీ నేతల ఫోటోలకు స్థానం ఇవ్వలేదు. కేవలం ఎస్సీవీ నాయుడు, ఆయన కుటుంబ సభ్యులు, అనుచరుల ఫోటోలకు మాత్రమే కటౌట్లలో స్థానం కల్పించారు. వైసీపీని తాను వీడానని సంకేతాలు ఇవ్వడానికే ఎస్సీవీ నాయుడు ఇలా చేశారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయప డుతున్నారు. ఈయన త్వరలోనే తన రాజకీయ భవిష్యత్తుపై ప్రకటన చేసే అవకాశం ఉంది. అసంతృప్తులు ఎస్సీవీ నాయుడు గూటికి..వైసీపీలో అసంతృప్తి నేతలు అందరూ మాజీ శాసనసభ్యులు ఎస్సీవీ నాయుడు గూటికి చేరుతారని ముమ్మరంగా ప్రచారం జరుగుతోంది. ఇందుకు ఎస్సీవీ జన్మదినం వేడుకలు వేదికయ్యాయి. శ్రీకాళహస్తి వైసీపీలో అసంతృప్తిగా ఉన్న పలువురు కీలక నేతలు ఎస్సీవీ నాయుడు జన్మదినం వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయనతో సమాలోచనలు చేశారు. ఎస్సీవీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయడానికి శ్రీకాళహస్తి, సత్యవేడు, వెంకటగిరి, తిరుపతి నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున అభిమానులు తరలి వచ్చారు. వీరిని చూసి ఎస్సీవీ చాలా ఆనంద పడ్డారు.

2024లో జరిగే ఎన్నికలే లక్ష్యంగా... 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా ఎస్సీవీనాయుడు పావులు కదుపుతున్నారు. ఏదైనా రాజకీయ పార్టీ టికెట్ ఇస్తే ఆ గుర్తుపై పోటీ చేయాలని... లేదా స్వతంత్ర అభ్యర్థిగానైనా పోటీ చేయాలని ఎస్సీవీ నిర్ణయించుకున్నారు. ఎన్నికల్లో తమకు వందకు వంద ఓట్లు రావాల్సిన అవసర్ లేదని... వందకు 51 ఓట్లు వచ్చినా విజయం తనదేనని ఆత్మవిశ్వాసంతో ఎస్సీవీ నాయుడు ఉన్నారు. ఎస్సీవీనాయుడు ఎన్నికల బరిలో ఉంటే ఇటు వైసీపీ... అటు టీడీపీకి కూడా నష్టం వాటిల్లుతుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఎస్సీవీ నిర్ణయంపై ఇతర పార్టీల జయాపజయాలు ఆధార పడనున్నాయి. ఆయన ఏ నిర్ణయం తీసుకుంటారో త్వరలోనే ప్రకటించే అవకాశం ఉంది.

రెండవ విడత వైఎస్సార్ కళ్యాణమస్తు మరియు షాది తోఫా నగదు మే5న జమ: కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : రెండవ విడత వైఎస్సార్ కళ్యాణమస్తు మరియు వైఎస్ఆర్ షాది తోఫా నగదు మొత్తాన్ని అర్హులైన లబ్ధిదారుల ఖాతాలో జమచేసే కార్యక్రమాన్ని తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి కంప్యూటర్ బటన్ నొక్కి పెళ్లికూతుళ్ళ తల్లులు ఖాతాల్లో మే05 న (నేడు) జమ చేయనుండగా తిరుపతి జిల్లా నుండి లబ్ధిదారులతో, ప్రజా ప్రతినిధులతో కలిసి ఉదయం 10:30 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి హాజర య్యేలాఏర్పాటు చేయబడ్డాయని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించండి
- శాప్ చైర్మన్‌కు కలవగుంట భరత్ రెడ్డి విజ్ఞప్తి

విశాలాంధ్ర-తొట్టంబేడు: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. విశాఖలో ఇటీవల ఆయన రాష్ట్ర శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలవగుంట భరత్ రెడ్డి గ్రామీణ క్రీడాకారులను గురించి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డితో చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ ఉన్న క్రీడాకారులు ఉన్నారని... వీరిని ప్రోత్సహిస్తే రాష్ట్రానికే కాకుండా దేశానికి కూడా మంచి పేరు తెస్తారని ఆయన తెలిపారు. పేదరికం కారణంగా చాలా మంది క్రీడాకారులు మరుగన పడి పోతున్నారని చెప్పారు. ఇలాంటి ప్రతిభ ఉన్న గ్రామీణ క్రీడాకారులను ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించాలని కలవగుంట భరత్ రెడ్డి కోరారు. ఇందుకు శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సానుకూలంగా స్పందించారు. సానుకూలంగా స్పందించిన బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి కలవగుంట భరత్ రెడ్డి కృతజ్ఞతలు తెలియచేశారు.

ఘనంగా దర్శకరత్న డాక్టర్ దాసరి నారాయణరావు జయంతి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణ ప్రాంతంలోని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు గోపిరాయిల్ మాట్లాడుతూ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించాము. దాసరి నారాయణరావు గారు చిత్ర పరిశ్రమకు ఎంతోమందిని పరిచయం చేసిన గొప్ప వ్యక్తి వంద చిత్రాలు పైన దర్శకత్వం వహించిన వరల్డ్ రికార్డ్ సాధించిన గొప్ప వ్యక్తి అలాగే రాజకీయాలలో కేంద్రమంత్రివర్యులుగా ఎనలేని సేవలు అందించిన గొప్ప రాజకీయవేత్త అలాగే రాజకీయాలలో విలువలతో రాజకీయాలు చేశారు. డాక్టర్ దాసరి నారాయణరావు జయంతి పురస్కరించుకొని పుత్తూరు నందు స్వీట్లు పంపిణీ చేయడం జరిగినది ఆదర్శ నాయకుడు దాసరి నారాయణరావు కాపు జాతి ఆణిముత్యం మంచి వ్యక్తిత్వం కలిగిన గొప్ప నాయకుడు వారి జయంతి జరుపుకోవడం జరిగినది. పుత్తూరు జనసేన పార్టీ నాయకుడు ఏపీ రాష్ట్ర కాపు సంక్షేమసేన ఆర్గనైజింగ్ సెక్రటరీ గోపి రాయల్ రాయల్ కృష్ణయ్య. శ్రీరామ్ గోపి. రాజా. రమేష్. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరి నూతన ఎస్సైగా నరసింహారావు పదవీ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - వెంకటగిరి: వెంకటగిరి నూతన ఎస్ఐ గా నరసింహారావు తన కార్యాలయంలో బుధవారం నాడు పదవి బాధ్యతలు స్వీకరించారు. వెంకటగిరి నియోజకవర్గానికి సుపరిచితులైన ఎస్సై నరసింహారావు గతంలో వెంకటగిరి నియోజకవర్గంలోని బాలాయ పల్లి,డక్కిలి పోలీస్ స్టేషన్ లలో ఎస్సైగా పదవి బాధ్యతలు నిర్వహించి... మంచి పోలీసు అధికారిగా అటు జిల్లా పోలీసు ఉన్నతాధికారుల అభినందనలు... ఇటు బాలాయపల్లి డక్కిలి మండల ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. ప్రస్తుతం తిరుపతి జిల్లా అలిపిరి పోలీస్టేషన్లో ఎస్సైగా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న నరసింహారావు బదిలీపై వెంకటగిరి ఎస్సైగా వచ్చారు.

తీవ్ర గాయాలపాలైన వ్యక్తిని స్కూటర్ పై ఆసుపత్రికి తరలింపు

విశాలాంధ్ర-చిల్లకూరు: జాతీయ రహదారిపై గురువారం ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన క్షతగాత్రుడిని సమయస్ఫూర్తి తో , సాహసంగా , స్కూటర్ పై గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దగ్గరుండి చికిత్స చేయించిన చిల్లకూరు పోలీసు కానిస్టేబుల్ అధికారి రాంబాబు గాయపడిన వ్యక్తి ని రక్షించిడంతో ప్రజలనుంచి ప్రశంశలు అందుకున్నారు.

ఓడూరు రైలు పట్టాలపై వ్యక్తి మృతి

విశాలాంధ్ర-చిల్లకూరు: మండల పరిదిలోని ఓడూరు గ్రామంలో గురువారం గుర్తు తెలియని వ్యక్తి రైలు పట్టా లపై ప్రాణాలు కోల్పోయారు. ఆత్మహత్య కు పాల్పడీనాడా లేక ఏదైనా రైలు నుండి ప్రమాదవశాత్తు పట్టు తప్పి జారి పడటంతో ప్రాణాలు పోయాయా అన్నది రైల్వే పోలీసుల దర్యాప్తులో బయటపడాల్సి ఉంది.

బండారు సుచరితకు జాతీయ ఎక్సలెన్సీ సేవా అవార్డు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను మహిళా విభాగం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చైర్ పర్సన్ బండారు సుచ రితకు జాతీయ స్థాయి ఎక్సలెన్సీ సేవా అవార్డు ప్రదానం చేశారు. విశాఖ పట్నం నగరంలోని జిల్లా పరిషత్ భవనంలో ఇటీవల వరాహ వేంక టేశ్వర ఎడ్యుకేషన్, జాతీయ వినియో గదారుల హక్కుల కమిషన్ వారు సంయుక్తంగా వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖులకు 2023వ సంవత్సరానికి సంబంధించి జాతీయ స్థాయి అవార్డులు ప్రదానం చేశారు. ఇందులో భాగంగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి చెందిన బండారు సుచరితకు ఈ అవార్డు అందజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ చేతుల మీదుగా బండారు సుచరిత ఈ ఎక్సలెన్సీ సేవా అవార్డు అందుకున్నారు. బండారు సుచరిత కొంత కాలంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. వినియోగదారులకు అవగాహన కల్పించడం వినియోగదారుల తరపున అత్యధికంగా కేసులు వేయడం లాంటివి చేస్తున్నారు. బండారు సుచరిత జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఏపీ డిప్యూటీ ఛైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. శ్రీకాళహస్తి మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేయడంలో తనవంతు పాత్ర పోషించారు. ఇక వినియోగదారుల హక్కుల పరిరక్షణకు నిత్యం ఆమె కృషి చేస్తూనే ఉంటారు. బండారు సుచరిత సేవలను గుర్తించిన వరాహ వేంకటేశ్వర ఎడ్యుకేషన్, ఎన్ సీఆర్ సీ వారు సంయుక్తంగా ఈమెను ఎక్సలెన్సీ సేవా అవార్డుకు ఎంపిక చేసి విశాఖలో ప్రదానం చేశారు. ఎక్సలెన్సీ సేవా అవార్డును అందుకున్న బండారు సుచరితను నిర్వాహకులు ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య భాస్కరం, ఎన్ సీఆర్ సీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంవీఎల్ నాగేశ్వర రావు, ఏపీ రాష్ట్ర ఛైర్మన్ బల్లా శ్రీనివాసులు, ఏపీ డిప్యూటీ ఛైర్మన్ కోటేశ్వరబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జాతీయ స్థాయి సేవా అవార్డు అందు కున్న బండారు సుచరితను పలువురు అభినందించడంతో పాటు శుభాకాంక్షలు తెలియచేశారు.

బియ్యపు పవిత్రారెడ్డికి బొజ్జల సుదీర్ రెడ్డి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డికి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శు భాకాంక్షలు తెలియచేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. బియ్యపు పవిత్రారెడ్డికి వివాహం కోసం నిశ్చితార్థం జరిగినట్లు తనకు తెలిసిందన్నారు. ఆమె వివాహ జీవితం సుఖ, సంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు. ప్రతిపక్ష పార్టీ నేతగా బియ్యపు పవిత్రారెడ్డికి తాను ఈ శుభాకాంక్షలు తెలుపుతున్నరన్నారు.

ఇదేం ఖర్మ మన తిరుపతి

విశాలాంధ్ర-తిరుపతి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రఅధ్యక్షులు అచ్చెం నాయుడు జాతీయ ప్రధాన కార్య దర్శి నారాలోకేష్ బాబు ఆదేశాల మేంకు తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో ఇదేంఖర్మ మన తిరుపతికి అనే కార్యక్రమం 30వ డివిజన్ నెహ్రూ నగర్ నందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా సుగుణమ్మ ఇంటింటికీ వెళ్ళిపెంచిన విద్యు త్ చార్జీలు, ఇసుక ,కాలనీ వాసులు పడుతున్న కష్టాలు డ్రైనేజ్ సమస్యలు మరియు పెరిగిన దరలు గురించి స్వయంగా తెలుసుకోవడం జరిగినది. ప్రజలు అంధరు కూడా నారాచంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్య మంత్రి కావాలని కోరుకుంటు న్నారని తెలపడం జరిగినది.ఈ కార్యక్రమానికి తిరుపతి పార్లమె ంట్ అభ్యర్థి పనబాక లక్ష్మి , పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ , క్లస్టర్ ఇంచార్జి దంపూరి భాస్కర్,ఊకా విజయ్ కుమార్,ప్రెసిడెంట్మునికృష్ణ,గంధం బాబు, శీనా, గోవిందచారి, మధు ఖాజా, నాగరాజు,రాజయ్య, దీన, అనిల్, రేఖ, లక్ష్మి, మధు, సునీత, మంజు,విజయ, పద్మ, అశోక్ మరియు వార్డ్ నాయకులు యువత మహిళలు పాల్గొని జయప్రదం చేసారు.

మహిళలను మోసగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ భాస్కరన్



విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నారాయణవనం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఎం భాస్కరన్ విలేకరి సమావే శంలో ఆయన మాట్లాడుతూ మహిళలకు మేలు చేస్తున్నామని ఊదరగొ డుతున్న ఈవైసిపి ప్రభుత్వం మాటలకు చేతలకు పొంతన లేకుండా ఉంది. బటన్ నొక్కి కాతాల్లోకి డబ్బులు జమ చేస్తున్నామని రోజు పత్రిక ల్లో, టివిల్లో, మీటింగ్ లలో ఒకటే ఊకదంపుడు ప్రచా రం, దానికి ప్రజా దనం కోట్లు ఖర్చు. మార్చి 22 న ఉగాది రోజు బటన్ నొక్కి ఆసరా పథకం డబ్బులు వేసేసామని చెక్కులు పంపిణీ వేరే. కాని ఈరోజు వరకు మహిళల అక్కౌంట్ లోకి చేరని డబ్బులు. రోజు పనులు వదిలి బ్యాంక్ ల చుట్టు తిరుగుతున్న మహిళా మను లు. ఎవరికి చెప్పిన ఫలితం శూన్యం . దిక్కులేక రోజు చుడుతున్నామని ఆవేదన చెందుతున్న మహిళలు. ఎప్పుడు వస్తుందో తెలియని అయోమయ పరిస్థితి. ఇవ్వనిదానికి బటన్ నొక్కడం మీటింగ్లు పెట్టడాలు దేనికని ప్రశ్నిస్తున్నారు. అందరిని మాయ మాటలతో ఏమార్చడమే పనిగా పెట్టుకున్న వైసిపి ప్రభుత్వం. అందుకే సైకో పోవాలి...సైకిల్ రావాలి అని రాష్ట్రమంతా నినదిస్తున్నారు. తొందరలో ఈ ప్రభుత్వానికి మహిళలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.

దళితుల స్థలాలపై విఆర్వో కక్ష సాధింపు తగదు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండలం పారిచర్ల గ్రామంలో దళిత కులానికి చెందిన ఓ పేద కుటుంబం ప్రభుత్వ స్థలంలో రేకులు వేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఆ రేకుల ఇళ్లు ను పారిచెర్ల గ్రామ వీఆర్ఓ చెంచయ్య, రెవెన్యూ అధికారులు కలిసి ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా కక్ష పూరితంగా ధ్వంసం చేశారని భాదిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశాయి. గురు వారం గ్రామ సచివాలయం ఎదుట భాదితుడు ఓజిలి రమణయ్య, తన బంధువులతో కలిసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా భాదితుడు మాట్లాడుతూ తాను కోర్టు నుండి ఈ స్థలానికి సంబంధించి 130/223 10/4/2024 న ఇంజెక్షన్ ఆర్డర్ కూడా తెచ్చుకున్నట్లు తెలిపారు. వీఆర్వో చెంచయ్యను వేడుకున్నా దౌర్జన్యంగా అసభ్య పదజాలంతో దూషిస్తూ ధ్వంసం చేసి కుటుంబాన్ని వీధిన పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అర్హులైన పేదలందరికీ ఇంటి నివేశన స్థలాలను మంజూరు చేస్తుంటే గూడూరు మండలంలోని పారిచర్ల గ్రామంలో వీఆర్వో చెంచయ్య అధికార పక్షానికి కొమ్ముకాస్తూ వీఆర్ఏ, వీఆర్వోలు ఉన్నతాధికా రుల ఆదేశాలు నుండి ఎలాంటి ఆదేశాలు లేకుండానే దళితులపైన చిన్న చూపుతో ఇళ్ళు ధ్వంసం చేశారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని నష్ట పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు.

పోలేరమ్మకు ప్రత్యేక పూజలు చేసిన ఏ.సీ. సుబ్బారెడ్డి

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ తల్లి దేవ స్థానాన్ని గురువారం నెల్లూరు మాజీ శాసనసభ్యులు,స్వర్గీయ ఆనం.వివేకానందరెడ్డి కుమారుడు ఏసీ సుబ్బారెడ్డి సందర్శించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గంధవల్లి సిద్దయ్య ఆలయ మర్యాదలతో సుబ్బారెడ్డిని సత్కరించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట వై.కా.పా. యువనాయకులు గందవల్లి భరత్, ఎస్.జె.రాజేష్,స్టాలిన్,సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు మానుకోవాలి

---- వైకాపాలో కీచులాటలు ----

విశాలాంధ్ర - నాయుడుపేట : ఏవైసీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకటరమణారెడ్డి వర్సెస్ ఓజిలి మండలం మాచవరం సర్పంచ్ భర్త మధుసూదన్ రెడ్డి.వివాదం పెద్దది కాకముందే శాసనసభ్యులు జోక్యం చేసుకోకపోతే పార్టీకి తీవ్రం నష్టం. మధుసూదన్ రెడ్డి పై పరువు నష్టం కేసు పెడతా అంటున్న కట్టా వెంకటరమ ణారె డ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీసులాటలు రోజు రోజుకి ముదురుతున్నాయి. ఇప్పటి వరకు నాలుగు గోడల మధ్య జరిగే గొడవలు, పత్రికాసమావేశాల వరకు వచ్చాయి. ఇప్ప టికైనా స్థానిక శాసనస భ్యులు కిలివేటి సంజీవయ్య తన మెతక వైఖరి మార్చుకోకపోతే నాయకులు దారికి వచ్చే పరిస్థితి కనిపిం చడం లేదు. ఇదే సంస్కృతి అన్ని మండలాలకు పాకితే పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లి అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. వైయస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్ట వెంకటరమణారెడ్డి గురువారం నాయుడుపేట పట్టణం లో,తన నివాసంవద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిమరి, ఓజి మండలానికి చెందిన నాయకుడు మధుసూదన్ రెడ్డి పై విరుచుకుని పడ్డారు. అనంతరం రాజకీయ ప్రత్యర్థులు పుల్లారెడ్డి, మధుసూదన్ రెడ్డి చేతిలో మోసపోయానని నేర్పు ఆరోపిస్తున్న మరో వ్యక్తి మీడియా ముందుకు వచ్చారు. వారు తెలిపిన వివరాల మేరకు, ఓజిలి మండలం మాచవరం గ్రామానికి చెందిన పిండుకూరు మధుసూదన్ రెడ్డి తనపై చేస్తున్న అసత్య ఆరోపణలను మానుకోవాలని వైసీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకటరమణారెడ్డి అన్నారు. తనపై అసత్యపు ఆరోపణలు చేసిన మధురెడ్డి పై పరువునష్టం కేసి పెట్టనున్నట్లు ఆయన తెలియజేశారు.తన వద్ద పనిచేస్తున్న ఉదయ్ కుమార్ బావమరిది అయిన జెడ్డా వెంకటేశ్వర్లు మధుసూదన్ రెడ్డి వద్ద డ్రైవర్ గా పని చేస్తున్నాడని అతనికి సుమారు 2,30,000 జీతం డబ్బులు ఇవ్వకుండా మధు రెడ్డి వేధిస్తున్నాడని తెలియజేశారు. దళితుడైన జడ్డ వెంకటే శ్వర్లు తన బామ్మర్ది ఉదయ్ తో కలిసి మాచవరం వెళ్లి తనకు రావలసిన జీతం డబ్బులు రూ 2,30,000 ఇవ్వాలని మధుసూదన్ రెడ్డి ని అడగగా కులం పేరుతో దూషించడంతోపాటు, అతనిపై దౌర్జన్యం చేసి నీకు దిక్కున చోట చెప్పుకోమని మధుసూదన్ రెడ్డి అన్నారని రమణారెడ్డి తెలియజేశారు.ఈ విషయమై బాధితుడు జెడ్డా వెంకటేశ్వర్లు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు కేసు నమోదు చేయలేదని కట్టా వెంకట రమణారెడ్డి తెలియజేశారు. దళితులకు పోలీసులు సైతం న్యాయం చేయకపోవడం వల్ల ఆంతర్య మేమిటి అని ప్రశ్నించారు. మధుసూదన్ రెడ్డికి తనకు ఎలాంటి వ్యాపారు లావా దేవీలు ఇతర సంబంధాలు లేవని, తనపై అనవసరంగా అసత్య ఆరోపణలు చేస్తున్న మధు సూదన్ రెడ్డి పై పరువు నష్టం కేసు పెడతానని కట్టా వెంకట రమణారెడ్డి తెలియజేశారు. తాను వైసిపి రాష్ట్ర ట్రేడ్ యూని యన్ కార్యదర్శిగా మేనకూరు సెజ్ లోని పరిశ్రమల్లో అనేకమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు, దేవాలయాల నిర్మాణాల కోసం విరాళాలు ఇస్తూ, దైవకార్యాలు సేవిస్తూ గౌరవప్రదంగా ఉంటున్నానని అలాంటి తనపై అసత్య ఆరోపణలు చేసిన షాడో సర్పంచ్ పిండుకూరు మధుసూదన్ రెడ్డి పై పరువు నష్టం కేసు పెడుతున్నట్లు తెలియజేశారు. దళితులను అవమానపరిచి, వారి వద్ద ఎట్టి చాకిరి చేయించుకుని లక్షల రూపాయల జీతాలు ఎగ్గొట్టి వారి జీవితాలతో ఆడుకుంటున్న మధుసూదన్ రెడ్డి పై పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కట్టా వెంకటమణారెడ్డి ప్రశ్నించారు. మాచవరం పుల్లారెడ్డి మాట్లాడుతూ పిండుకూరు మధుసూదన్ రెడ్డి దళితులను వేధించడం వాస్తవమేనని తెలియజేశారు. గతంలో మధుసూదన్ రెడ్డి హైదరాబాదులో ఉంటున్నప్పుడు అక్కడికి ట్రైనింగ్ కోసం వెళ్ళిన వరసకు చెల్లెలైన ఒక యువతని పాడుచేసి, ఫోటోలు తీసి ఆమెను బ్లాక్ మెయిల్ చేసి 30 సవర్ల బంగారు నగలు, 5 లక్షల రూపాయలు నగదు వసూలు చేసుకుని ఆమె జీవితాన్ని నాశనం చేశాడని తెలియజేశారు. అలాంటి వ్యక్తి ఉన్నతంగా ఉంటున్న కట్టా వెంకటరమణారెడ్డి పై ఆరోపణలు చేయడం సిగ్గుచేటని, పోలీ సులు అతని పై చర్యలు తీసుకోవాలని అన్నారు. బాధితుడు జడ్డా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాను మధు సూదన్ రెడ్డి వద్ద డ్రైవర్ గా పని చేస్తున్నానని తనకు రూ 2,30,000 జీతం రావలసి ఉందని తెలిపారు. ఆ విషయమై తాను తన బామ్మర్ది ఉదయ్ ,మధుసూదన్ రెడ్డి ఇంటికి వెళ్లి జీతం డబ్బులు ఇవ్వమని కోరగా కులం పేరుతో దూషించి నీకు డబ్బు ఇచ్చేది లేదు. నీకు దిక్కున చోట చెప్పుకో అని తమపై దౌర్జన్యం చేసి పంపివేసారని తెలియజేశారు. ఈ విషయమై ఓజిలి పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ తనకు న్యాయం జరగకుండా పోగా కేసు నమోదు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా పోలీసులు తనకు న్యాయం చేసి పిండుకూరు మధుసూదన్ రెడ్డి వద్దనుండి జీతం డబ్బులు ఇప్పించాలని కోరారు.